VISALANDHRA VIJAYAWADA PHONE No. 376

విశాలాంధ్ర

విజయవాడ] 5-11-1963 * మంగళవారం [సంపుటి 13 సంచిక 219

* * * 6 పేజీలు 7 నయాపైసలు రిజిష్టర్డు నెం. 302 A

'విశాలాంధ్ర'
చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	28 00	30 00
ఆరు మాసాలు	14 00	15.00
మూడు మాసాలు	7.00	7 75
ఒక మాసం	2 40	2 60

న్యూఢిల్లీకి సౌవన్నాఫౌమా ఆగమనం

న్యూఢిల్లీ, నవంబరు 4

లావోస్ ప్రధాన మంత్రి సౌవన్నాఫౌమా నేడిక్కడకు వచ్చారు. రేపు ఆయన ప్రధాన మంత్రిని కలుసుకొని ఆయనతో విందారగించుతారు

అంతర్జాతీయ పరిణామాలపైన ఇరువురు నాయకులు తమ సంభాషణలో చర్చింతురు.

సౌవన్నాఫౌమా నవంబరు 8 వ తేదీన బాంగ్కాకు వెళ్తారు.

ప్రణాళికాబద్ధ ఆర్థికవిధానంలో విశ్వాసం లేనివారికి కాంగ్రెస్‌లో స్థానంలేదు'

"ప్రజాస్వామ్యం, సోషలిజం'పై తీర్మానం ప్రవేశపెడుతూ శ్రీ నందా హెచ్చరిక

విరాళాల వసూళ్ళపై కాంగ్రెసు ఉపసంఘం నివేదిక

జైపూర్, నవంబరు 3

మంత్రులు, కాంగ్రెసువాదులు విరాళాలను వసూలుచేయడంపై కాంగ్రెసు ఉపసంఘం నివేదికను, అభిప్రాయ సేకరణకై ఎ ఐ సి సి, సభ్యులకు వంచి పెట్టారు. మంత్రులు కాంగ్రెసువాదులుచేసే చందావసూళ్ళకు ఆయా కమిటీలఅధికార పూర్వక రశీదులు ఇచ్చి తీసుకోవాలని సిఫారసు చేశారు.

మంత్రులుచేసిన వసూళ్ళను గురించి ప్రతి 10 రోజులకొకసారి నాయకునికి తెలియచేయాలి ఆ సమాచారాన్ని ఆయన ప్రదేశ్ కాంగ్రెసు కమిటీకి తెలియచేస్తే వాడు దానిని తామచేసిన వసూళ్ళను నెలకొకసారి ఎ ఐ సి సి కి తెలియజేస్తారు.

మంత్రులుకాని, కాంగ్రెసునాయకులుకూడా విరాళాలు వసూలు చేయవచ్చు. ఆ వసూళ్ళకు సంబంధించిన మండల కాంగ్రెసు, జిల్లా కాంగ్రెసుకు, జిల్లా కాంగ్రెసు రాష్ట్ర కాంగ్రెసుకు రాష్ట్ర కాంగ్రెసు ఎ ఐ సి సి కి తెలియచేయాలి

రైలందిన కార్యాకలాపాలకై చేసే వసూళ్ళకు గురించినదాకా కమిటీ కొన్ని సూచనలుచేసింది

ప్రతి యాక్టివ్ కాంగ్రెసు కార్యకర్త సంవత్సరానికి రు 12 లు వసూలు చేయాలి. ఇందులో రు 5 లు ఎన్నికల నిధికి జేబూయించాలి. ఏ సభ్యుడయినా ఈ నిధిని వసూలుచేయలేకపోతే ఆయన యాక్టివ్ సభ్యత్వంపోతుంది.

కీలకమైన ఆర్థికరంగాలను జాతీయంచేయాలని మాలవీయ సూచన

జయపూర్, నవంబరు 4

ప్రజాస్వామ్యం, ప్రణాళికా విధానం లేక ఆర్థికాభివృద్ధిలో ప్రభుత్వజోక్యం - మున్నగువాటిపై నమ్మకంలేనివారికి కాంగ్రెస్ సంస్థలో స్థానం లేదని నేడు అఖిలభారత కాంగ్రెస్‌కమిటీ సమావేశంలో "ప్రజాస్వామ్యం, సోషలిజం"పై ప్రకటనను చర్చకు ప్రవేశపెడుతూ కేంద్ర హోమ్‌మంత్రి శ్రీగుల్జారీలాల్ నందా అన్నారు

కాంగ్రెస్‌లో అతివాద, మితవాదవర్గాలకు తావు లేకుండా చేయదానికే "ప్రజాస్వామ్యం, సోషలిజాల"పై కాంగ్రెస్ తన అభిప్రాయాల్ని స్పష్టంగా నిర్వచించవలసివచ్చిందని ఆయన అన్నారు.

దేశ ఆర్థిక వ్యవస్థలోని కీలకమైనరంగాలను జాతీయంచేయడం అవసరమని శ్రీ కె. డి మాలవీయ తన ప్రసంగంలో నొక్కిచెప్పారు. కాంగ్రెస్‌వంటి సంస్థలో "మితవాద, "అతివాద" వర్గాలో ఉండటం తప్పేమీ కాదన్నారు.

తానప్పుడు చర్చకు ప్రవేశపెట్టిన ప్రకటన ప్రజాస్వామ్యం సోషలిజం గురించిన పూర్తి వివరణకాదనీ, కాంగ్రెస్ దృక్పథానికి సంబంధించిన మౌలిక భావాలను మాత్రమే వివరిస్తూందని అన్నారు. ఈ రకమైన ఆలోచన విధానానికి ఇది నాంది ప్రస్తావన చేస్తూందనీ ఈ భావాలు రాను రాను విస్తృతమవుతాయనీ అన్నారు.

కాంగ్రెస్‌వాదుల ఆలోచనలో గందరగోళం ఉంటే అది బలహీనతకు దారితీస్తుందని శ్రీ నందా అన్నారు.

ఇంకా ఇలా అన్నారు:

అనేక కార్యక్రమాలపై వివిధ ఆలోచనలుండవచ్చు. కొందరు మధ్యే మార్గంలో ఆలోచించవచ్చు; కొందరు విప్లవయుతంగా ఆలోచించవచ్చు పరిస్థితుల పానుకూలతనుబట్టి ఇది ఆధారపడి ఉంటుంది ప్రధాన లక్ష్యం గురించి, కాంగ్రెస్ విధానాలలోని కీలకాంశాలు గురించి అతివాద మితవాద ధోరణులుండకూడవు. స్వార్థ వర్గాలను అనువుల్ పెట్టాలనే విషయంలో ప్రాతికూల్యం ఉండజాలదు కాని కొందరు మిత్రులు 'మితవాద అభివృద్ధి నిరోధకు'లని "సహయాత్రీకుల"ని పిలుస్తూ గందరగోళం కల్గిస్తున్నారు.

ఈ ప్రకటనలో మూడు ప్రధానాంశాలున్నాయి. అవి, భౌతిక అవసరాలు వ్యక్తి స్వాతంత్ర్యం, నైతిక విలువలు, సోషలిజం అంటే దారిద్ర్యాన్ని పంచడంకాదు. భౌతికావసరాలు పూర్తిగా సమకూర్చాలి. సుఖమయమైన జీవితాన్ని చేకూర్చారి భౌతిక అవసరాలు పూర్తిగా సమకూడాలంటే శాస్త్రీయ విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం బాగా ముఖ్యమైనవి ప్రజాస్వామ్యం, సోషలిజాల రెండిగురించి కాంగ్రెస్ సూచనమైన ప్రాముఖ్యతనే యిస్తూంది సోషలిస్టు ఆలోచనా విధానంపైన ఆధారపడుండా వెనుకబడిన ఏదేశమూ నిజమైన, నిజాయితీ కల్గిన ప్రజాస్వామ్యాన్ని అభివృద్ధి చేసుకోలేదని నా అభిప్రాయం అదే విధంగా ప్రజాస్వామ్యం లేని సోషలిజం కూడా మనం ఊహించలేము.

జాతీయ కనీసాదాయం

ప్రతి ఒక్కరికీ జీవితావసరాలు సమకూడాలంటే చాలా ఏళ్ళుపట్టవచ్చు సబలమైన ఒక కాలపరిమితిలోగా ఒక జాతీయ కనీస ఆదాయం వ్యక్తికి సమకూర్చాలన్నదే మనఅభివృద్ధి పథకాలప్యూహం. సమాజంలో అంతరాలను తొలగించడం, ప్రజల ఎంజీమాన్ని కూర్చడం లోపు ప్రభుత్వానికి ప్రత్యేక బాధ్యత ఉంది. ఆహారం వస్త్రాలు విద్య ఆరోగ్యం మున్నగు వాటిని క్రింది తరగతులవారికి కల్గించే జాగ్రత్త తీసుకోవాలి

ఈ లక్ష్యాలను సాధించాలంటే కొన్ని విధానాలు అవసరమైనాయి ప్రణాళికలు, ప్రభుత్వరంగానికి అధికస్థానం, వ్యక్తి దౌరవ, వ్యక్తి లాభం బదులు సహకార విధానం ఆదాయాలను పెంచడానికే గాక సమాజంలో పూర్వులు తీసుకురావడానికి కూడా ఒక ఉపకరణంగా వస్తువులను విధించడం మున్నగువాటిని చేపట్టాలి

కార్పొరేషనుకు ఎక్కువగా ఎగుమతులు యాజమాన్యంలో భాగిస్వామ్యం ఉండేట్లు చూడాలి. ప్రజాస్వామ్యం సోషలిజం యొక్క భావనకు ఇవి అనుగుణ్యమైన విషయం ఈ విషయంలో కుక్క ప్రారంభం జరిగినప్పటికీ, అభివృద్ధి మాత్రం వేగంగాలేదు పారిశ్రామిక కొరతల్ని, భద్రతలంగురించి పునర్వ్యవస్థీకరించాలి

పరిపాలనా యంత్రాంగం

సత్వర సాంఘిక మార్పులకు, ఎక్కువ వికేంద్రీకరణ జరిగేందుకు మీదగా ఎరిపాలనా యంత్రాంగాన్ని పునర్వ్యవస్థీకరించ వలసి వున్నదని శ్రీ నందా అన్నారు.

ఆర్థిక అధికారం కేంద్రీకృతం కావడం, అంతర్జాతీయ వ్యవస్థం కావడాన్ని గురించి మాట్లాడుతూ స్వతంత్రం పెచ్చిన తరువాత ఏ విధంగా ఇది జరిగుతూ వస్తున్నదో నిక్కచ్చిగా తెలుసుకొనే కొలబద్ద ఏమీకనపడడంలేదనీ, కాబట్టి వాస్తవాలనుబట్టి కేంద్రీకరణ, అంత

(మిగతా 5 వ పేజీలో)

పెద్దమనుషులు

అనంతపురం, నవంబరు 3

బహిరంగ సభల్లో ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డికి వేసిన పూలమాలలను రక్షణనిధికోసం వేలం వేయగా వాటిని కొన్న కొంతమంది "పెద్దమనుషులు" ఇంతవరకు ఆ డబ్బు చెల్లించలేదు డబ్బు వసూలు చేయడం పెద్దసమస్య అయింది ఒక్కొక్కరు రు 316 నుండి రు 1000/- వరకు చెల్లించవలసివున్నది. ఈ మొత్తాలను వసూలు చేయటానికి అనంతపురం జిల్లా రక్షణ కమిటి గతంలో అనేక సార్లు రిజిస్టరు నోటీసులు కూడ పంపింది.

డబ్బు చెల్లించేలా వీరికి సద్బుద్ధిచెప్పడానికి రక్షణ కమిటీ ఇటీవల జరిగిన సమావేశంలో ఉపసంఘాన్ని నియమించింది.

త్రిపుర సరిహద్దులలో పాకిస్తాన్ అతిక్రమణలు

అగర్తల, నవంబరు 3

పాకిస్తాన్ భారతదేశాలకు మధ్య ఒప్పందాలకు విరుద్ధంగా త్రిపురలోని వివాదగ్రస్త ప్రాంతాలలో పాకిస్తాన్ సాయుధదళాలను నిలుపుతున్నట్లు త్రిపుర ప్రభుత్వానికి వార్త లందుతున్నాయి

ఆ ప్రాంతాలలో మామూలు పాకిస్తాన్ పైన్యాలు వుండటంమాత్రమేగాక, వివాదగ్రస్త ప్రాంతాలలో మామూలుబట్టలు ధరించిన పాకిస్తాన్‌వాటు, కొంతమందుండి భూమి కొన్నట్లు వసూలుచేసుకుంటున్నారు.

గత సంవత్సరం సెప్టెంబరు అక్టోబరు నెలలో జరిగిన ఒప్పందంప్రకారం రంగ ఫెని అప్పలోంగుల మధ్యగల 30 చదరపు మైళ్ళ వివాదగ్రస్త ప్రాంతంలో యథాతథస్థితి కొనసాగించాలని అంగీకరించారు సాధ్యమయినంతత్వరలో సరిహద్దు నిర్ణయించాలనికూడా అంగీకరించారు

త్రిపుర ప్రభుత్వం చేసిన నిరసనలకు, పాకిస్తాన్ ప్రభుత్వం ఆధారాలేవీ ఎదురు నిరసనలను ఎదుర్కొంది. పాకిస్తాన్, భారత అధికారులు సంయుక్తంగా వివాదగ్రస్త ప్రాంతాలకి వెళ్ళాలన్న త్రిపుర ప్రభుత్వ సూచనను పాకిస్తాన్ అంగీకరించక తప్పించుకుంటున్నది

పాకిస్తాన్ విదేశాలకు తిరిగి భారత భూభాగంపై అతిక్రమణలు అక్టోబరు 26, 30 వ తేదీలలో జరిపాయి.

దియమ్, దిన్‌సుల కళేబరాలు మాయం

సైగాన్, నవంబరు 4

వియత్నాంలో పదవి నుండి తొలగించిన దిన్ దియం అతని సోదరుడు దిన్‌సుల కళేబరాలు మాయమయి పోయాయని అంటున్నారు వాటిని నేటి మధ్యాహ్నం ఖననం చేయవలసివుంది

శవాలున్న సెంట్‌పాల్ ఆస్పత్రి అధికారులు గత రాత్రి నుండి ఈ శవాలు కనపడడం లేదని అంటున్నారు, కాని నమ్మకమైన వర్గాల ద్వారా తెలుస్తున్న దానినిబట్టి శవాలింకా నిన్న ఉన్నదాటనే వున్నాయి శవాలు మాయమైనట్లు చెప్పమని ఆస్పత్రి అధికారులకు ఉత్తరువు చిచ్చారని అంటున్నారు గతరాత్రి ఆస్పత్రి దాటేంతవరకు విలేకరులు ఆస్పత్రి పరిసరాలలోనే తచ్చాడారు, కాని శవాలతరలిక ఏమీ గమనించలేదు ఆస్పత్రిని ఇంకా సైనికులు గట్టిగా కాపలాకాస్తున్నారు.

వచ్చే సంవత్సరం ప్రారంభంలో ప్రపంచ బ్యాంక్ రాయబారవర్గం పాకిస్తాన్ వస్తుంది

దక్షిణ వియత్నాంలో తిరుగుబాటు ప్రభుత్వం ఏర్పడిందని వార్త

దక్షిణాఫ్రికా విధానాలకు లండన్‌లో నిరసన ప్రదర్శన

లండన్, నవంబరు 3

దక్షిణాఫ్రికా ప్రభుత్వా లనుసరించుచున్న రంగు విచక్షణా విధానానికి వ్యతిరేకంగా నేడు ఇక్కడ రాపల్‌గర్ స్క్వేరులో 10 వేల మంది నిరసన ప్రదర్శనం చేశారు

ఊరేగింపు బ్యానరుతీసుకొని పట్టణంలోని వీధులగుండా సాగింది. ఆఫ్రికా నేషనల్ కాంగ్రెస్ ప్రతినిధి రాబర్టు రేషా ప్రసంగిస్తూ రంగు విచక్షణావిధానం ప్రమాదకరమని హెచ్చరించారు

దక్షిణాఫ్రికాలో రెండవ విప్లవం విధానాలను రద్దుచేసుకొనక పోయినట్లయితే, దక్షిణాఫ్రికావారిని ఉరితీయడం కొనసాగించినట్లయితే, అది ఒకరి కిష్టమైనా కాకపోయినా తీవ్రమయిన పరిణామాలకు దారితీస్తుందని ఆయన అన్నారు

'తమనాయకులను ఉరితీస్తూవుంటే ఆఫ్రికా ప్రజలు చేతులు ముడుచుకొని వూరికే కూర్చోజాలరు" అని ఆయన అన్నారు

ప్రదర్శన 2 వేల మందితో మొదలయింది.

ఎ. ఐ. సి. సి. కి ఉపసంఘాల నివేదికల సమర్పణ

జైపూర్ నవంబరు 4

ఇతరపార్టీలనుండి వచ్చి కాంగ్రెస్ శాసనసభా, పార్లమెంటరీ పార్టీలలో చేర్చుకొనే ముందు తమ శాసనసభా సభ్యత్వాలకు రాజీనామా యిచ్చి, తిరిగి కాంగ్రెసు టికెట్‌పై పోటీ చేయడానికి అంగీకరించాలని వర్తమాన విధించాలని 5 గురు సభ్యులతో యేర్పాటయిన ఒక ఉపసంఘం యీ రోజు అఖిలభారత కాంగ్రెస్ కమిటికి సూచించింది వేరే పార్టీల నుండిమూక వుమ్మడిగా రాజీనామా చేసినచో సభ్యులున్న సందర్భాలను ప్రత్యేకంగా పరిగణించవచ్చని ఆ ఉపసంఘం చెప్పింది.

వివిధ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీల కనీస కర్తవ్యాలను నిర్దేశించే మరో నివేదికనుగూడా ఎ.ఐ.సి.సి సభ్యులకు ఈ రోజు పంచిపెట్టాడు.

కాంగ్రెస్ సంస్థమండల, జిల్లా స్థాయి కమిటీల మధ్య సమన్వయ యంత్రాంగాన్నీ, పర్యవేక్షక సంఘాలను యేర్పాటుచేయాలని యీ నివేదికలో సూచించబడింది. కాంగ్రెస్ వాదులు వ్యక్తిగతంగానూ, కమిటీల ద్వారానూ ప్రజలతో సంబంధాలు పెట్టుకొని, కాంగ్రెసు విధానాలను ప్రచారంచేయాలని యీ నివేదిక సూచించింది.

పర్యవేక్షక సంఘాలు కాంగ్రెసు నాయక నాయకత్వాన్నిచురుకుగానూ, ఉత్తేజకరంగానూ వుంచేటందుకు కృషిచేయాలనీ, యీ సంఘాల వివిధకమిటీల కార్యవర్గ సభ్యులకు సాధారణ కార్యకర్తలకు శిక్షణయిచ్చే యేర్పాట్లు చేయాలని సూచించింది.

ఎన్నికల పరాజయాలగురించి

ఇటీవల జరిగిన కొన్ని ఉపఎన్నికలలో కాంగ్రెస్‌కు సంభవించిన పరాజయాల కారణాలను పరిశీలించి శ్రీ నందా కమిటి కాంగ్రెస్ సభ్యులలో సంస్థపట్ల విధేయత, అనుబంధం తగ్గిపోతున్నదని ఎ. ఐ. సి. సి కి సమర్పించిన నివేదికలో తెలియజేయబడింది.

తటస్థ విధానానికి ఎ.ఐ.సి.సి ఆమోదం

జైపూర్, నవంబరు 4

తటస్థత, శాంతియుత సహజీవన విధానంలో భారతదేశం విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తూ, అఖిలభారత కాంగ్రెస్‌కమిటి నేడిక్కడ అంతర్జాతీయ వ్యవహారాలపై ఏకగ్రీవంగా ఒక తీర్మానం ఆమోదించింది.

చైనా, పాకిస్తాన్‌ల నుండి దాడిని నిరోధించి, త్రిప్పి గొట్టడానికి యావజ్జాతి సమాయత్తంగా ఉండాలని కూడా ఎ. ఐ సి సి ఈ తీర్మానంలో విజ్ఞప్తి చేసింది,

ఒక దేశయొక్క విదేశాంగ విధానం ఆ దేశం తన స్వాతంత్ర్యాన్ని, సమగ్రతనూ నిలబెట్టుకొంటూ తన ప్రజలు సౌభాగ్యవంతులు కావడానికి ప్రోత్సాహం ఇచ్చే విషయంపైన ఆధారపడివుండాలని ఈ తీర్మానం నొక్కి చెప్పింది

మన విధానాన్ని జాతివిచక్షణను ఈ తీర్మానం తీవ్రంగా బండిస్తూ, దక్షిణాఫ్రికా అనుసరిస్తున్న కపాలు జాత్యహంకార విధానం అంతంకావాలని ఈ తీర్మానం కోరింది సహనత్వం కోసం అమెరికాలో నీగ్రోలు జరుపుతాయతంగానూ క్రమశిక్షణతోనూ పోరాడుతున్నందుకు వారిని ఈ తీర్మానం అభినందించింది

ఎ ఐ సి సి ఈ ఉదయం తిరిగి సమావేశం కాగానే, కేంద్ర ప్రభుత్వం ఉప్పు, భారీపరిశ్రమలమంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం అంతర్జాతీయ వ్యవహారాలపై తీర్మానం ప్రతిపాదించారు

ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ, తటస్థవిదేశాంగ విధానం అనుసరించడానికే భారత ప్రభుత్వం కృతనిశ్చయం చేసుకొన్నదని చెప్పారు

మనవిధానం, జాతివిచక్షణను ఇప్పుడు అటుమీమట యుద్ధం సంభవించడానికి మూల కారణాలని వాటి నిర్మూలనంకోసంకూడా భారత ప్రభుత్వం పాటుపడుతుందని శ్రీ సుబ్రహ్మణ్యం ఉద్ఘాటించారు

పాకిస్తాన్‌తో మైత్రీభావం కలగడానికై పాకిస్తాన్ వైఖరిని మార్చుకోవాలి భారతదేశం కృషి చేస్తుందని ఆయన అన్నారు అయితే భారతదేశం సరిహద్దులను ఉల్లంఘించి ఎట్టి సంఘటనలు జరిగినా, దేశభద్రతకు ఇబ్బంది కలగకుండా ఫలితంగా భారతదేశం ఆమోదోత్పత్తి వాటితో నెట్టబడిందనీ, ప్రపంచ శాంతియే ఎరుపువర్ణంగాగల భారతదేశవిదేశాంగ విధానం అనుసరించే దేశీయాంగ విధానంలో ఒక భాగమేనని శ్రీ కృష్ణమేనన్ పేర్కొన్నారు.

అమెరికాలో మంగళవారంనాడు అనేక ప్రాంతాలలో గవర్నర్ల ఎన్నికలు జరుగాయి

ఆయన అన్నారు.

ఈ సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్యం అస్త్రపరీక్షలు పాక్షిక నిషేధ ఒప్పందానికి హర్షం వెలిబుచ్చుతూ, చైనా వైఖరిని విమర్శించారు.

ఇరుగుపొరుగునున్న రెండుదేశాలతో మన దేశానికి ఎవాదమున్నప్పటికీ భారత ప్రభుత్వం అనుసరిస్తున్న తటస్థవిధానం జయస్కరమయిందని, అనలీవివాదంవలనే మనం తటస్థవిధేయంగా విధానాన్ని అనుసరించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా తీర్మానాన్ని బలపరుస్తూ, కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలకు తటస్థ విధానమే శరణ్యమని, పైనికకూటాలలో చేరే విధానానికి కాలదోషం పట్టనట్లు చరిత్ర రుజువు చేసిందని చెప్పారు.

ఎ ఐ సి సి రక్షణమంత్రి శ్రీ వి. కృష్ణమేనన్ తీర్మానాన్ని బలపరుస్తూ, భారతదేశం తటస్థ విధానాన్ని అనుసరిస్తూనే, సంప్రతింపులు సర్వదా సంసిద్ధంగా ఉంటుందని చెప్పాలి అయితే దేశసార్వభౌమాధికారాన్ని వదులుకొని మాత్రం భారతదేశం, చైనా పాకిస్తాన్‌లతో సంప్రతింపులు జరపబోవదని ఆయన అన్నారు

చైనా, పాకిస్తాన్‌లను విడదీసి మాట్లాడటం ఇకమీదట తగదని, ఈ నాలు మన సరిహద్దులలో వెన్నుపోటు పొడవడంలో అరితేరిన రెండు దేశాలకనే ఉంటున్నవనీ శ్రీ కృష్ణమేనన్ చెప్పారు చైనా, పాకిస్తాన్‌ల దురాక్రమణ ఫలితంగా భారతదేశం ఆమోదోత్పత్తి వాటితో నెట్టబడిందనీ, ప్రపంచ శాంతియే ఎరుపువర్ణంగాగల భారతదేశవిదేశాంగ విధానం అనుసరించే దేశీయాంగ విధానంలో ఒక భాగమేనని శ్రీ కృష్ణమేనన్ పేర్కొన్నారు.

దక్షిణ వియత్నాం పరిస్థితిపై నెహ్రూ

ప్రస్తుతం ఏ అభిప్రాయమూ వెలిబుచ్చరాదని హెచ్చరిక

జైపూర్, నవంబరు 4

దక్షిణ వియత్నాంలో పరిస్థితులు త్వరత్వరగా మారుతున్నవనీ కొలబట్టి అక్కడి ఘటనలపై ప్రస్తుతం ఏ అభిప్రాయం ప్రకటించడం సవ్యంకాదని ప్రధాని నెహ్రూ నేడిక్కడ ఎ ఐ సి సి సమావేశములో అన్నారు. "అయితే అక్కడి ప్రజలపట్ల మనకు మొదటి నుండి సానుభూతి వుందనటంలో సందేహంలేదు. ఇకమీదటకూడ వుంటుంది" అన్నారు శ్రీ నెహ్రూ.

అంతర్జాతీయ పరిస్థితులను గురించిన తీర్మానంపై కాంగ్రెస్ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ రఘునాథ్ సింగ్ సవరణ ప్రతిపాదించగా, ఆ సవరణను వ్యతిరేకిస్తూ శ్రీ నెహ్రూ పైవిధంగా అన్నారు. దక్షిణ వియత్నాంలో బౌద్ధులపై పాగుతున్న నిర్బంధ విధానానికి నిరసన తెలియజేస్తూ, వారి విరుదలతో ఆదేశంలో శాంతి నెలకొనగలదనే ఆశాభావాన్ని ఈ సవరణ వ్యక్తంచేస్తున్నది.

'ఈ సవరణ ఏమాత్రమూ సరియైనది కాదు. అందులో వున్న విషయాలనుబట్టి నేనిదంగా చెప్పటంలేదు వియత్నాంలో వస్తున్న ఎరిణామాలదృష్ట్యానే చెప్పుతున్నాను' అన్నారు శ్రీ నెహ్రూ.

సవరణను ఆమోదించడమంటే పరిస్థితిని దాద్యతారహితమైన పై ఖరితోవరికి చదవమేనని అందువల్లసవరణపై పట్టుపట్టవద్దని శ్రీనెహ్రూ శ్రీ రఘునాథసింగ్‌ను కోరారు

కాంగ్రెస్ సమావేశంలో కవితావేశం

జైపూర్, నవంబరు 3

ఎ ఐ సి సి సమావేశం నేడిక్కడ కవిత్వ దోరణిలో సాగింది

మొదట్లో శ్రీ మహావీరత్యాగి లేచి, కాంగ్రెసు నాయకత్వంపట్ల అసంతృప్తిని కవిత్వంలో వెలిబుచ్చారు. ఆయన చదివిన ఉర్దూ కవితలో ఈక్రిందిమాట లున్నాయి:

'బహకానేవాలె సబ్‌యార్ బహకగయే,
సమ్‌ఝానేవాలె ముఫ్తహ
గునహ్‌గార్ బన్‌గయే
అజ్నబీలోగ్ జైర్‌కరబియా
గైరోంకె సర్ కటాదియా,
సర్దార్ బన్ గయే."

(మిమ్మల్ని రక్షించవచ్చని వారు మీకు మిత్రులయ్యారు నుంచి సలహా ఇవ్వబోయినవారు మీ దృష్టిలో నేరస్థులయ్యారు దగ్గరివాళ్ళనందరినీ హతమార్చేసుకున్నారు కొత్తవాళ్ళతో స్నేహం చేశారు, మీ కొటివారి తలకాయలు తీసి, మీరు సర్దారులయ్యారు.)

దానిమీద శ్రీ అల్గురాయి శాస్త్రి చేదాడు. అనుభవజ్ఞుడైన శ్రీ త్యాగి నాయకత్వాన్ని నిందించుతున్నారని ఆరోపించుతూ యిలా అన్నాడు

'ఉన్‌సర్ తకియా వహీవత్తెహవా దేనే లగే'

(ఎవరిపైన ఆధారపడ్డామో అన్నీఎగిరిపోవడం మొదలు పెట్టారు).

కామరాజ ఎత్తరంక్రింద ఇంకా ఎక్కువ మంది, పదవీవిరమణ చేయాలని కోరుతూ, శ్రీ జక్రీ గులాంమహమ్మద్ నవ్వులాటగా ఇలా అన్నారు,

"హంతోదూబెహైం సనమ్, తుంకోబిలేరూదెంగే" (మేమయితే మునిగాము మిమ్మలను గూడా ముంచుతాము)

నేపాల్‌కు రాష్ట్రపతి పయనం

న్యూఢిల్లీ, నవంబరు 4

రాష్ట్రపతి డా. రాధాకృష్ణ నేడు భార్యం రూపు విమానంలో బయలుదేరి వెళ్లారు ఆయన నేపాల్‌లో నాల్గురోజులుంటారు

రాధాకృష్ణకు విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతి డా జాకీర్‌హుస్సేన్, కేంద్ర మంత్రులు వీడ్కోలిచ్చారు

రాష్ట్రపతి నవంబరు 8 న ఢిల్లీకి తిరిగి వస్తారు.

పోలెండులోని సోవియట్ రాయబారికి లెనిన్ అవార్డు

మాస్కో, నవంబరు 4

పోలెండులో సోవియట్ రాయబారి ఆలెక్సాండర్ ఆనే ఆయనకు నిన్న యిక్కడ ఆర్డర్ ఆఫ్ లెనిన్ అవార్డు యిచ్చారు

సోవియట్ దేశానికి, కమ్యూనిస్టుపార్టీకి ఆయన చేసిన సేవకు పురస్కారంగా యీ అవార్డు యిచ్చారు

అలెక్సాండర్ నిన్నటితో తమ 60 వ జన్మదినోత్సవం జరుపుకున్నారు.

ఆయన సోవియట్ కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షవర్గ సభ్యులుగానూ, కేంద్ర కమిటి కార్యదర్శిగానూ గతంలో పనిచేశారు

1961 ఫిబ్రవరి మాసంలో ఆయన పోలెండ్‌లో మాస్కో రాయబారిగా నియమితులైనారు ఆయన సోవియట్ కమ్యూనిస్టు పార్టీ 22 వ మహాసభలో తిరిగి కేంద్ర కమిటి సభ్యులుగా ఎన్నికయ్యారు

కమ్యూనిస్టు అభిమానుల్ని జైలులో పెట్టడానికి తాను సిద్ధంగానున్నానని మలేషియా మంత్రి అబ్దుల్ రహమాన్ అన్నాడు.

దక్షిణ వియత్నాంలో కొత్త కీలుబొమ్మ ప్రభుత్వం

త్వరలో గుర్తించడానికి అమెరికా ప్రభుత్వ సంసిద్ధత

వాషింగ్టన్, నవంబరు 3

దక్షిణ వియత్నాం కొత్త తాత్కాలిక ప్రభుత్వాన్ని అమెరికా ఈ వారం గుర్తించవచ్చునదనే అభిప్రాయాన్ని అమెరికా అధికారులు నేడిక్కడ వ్యక్తపరిచారు

ఇక జరగబలసిందల్లా సైగాన్ ప్రభుత్వం తన మంత్రివర్గ ఎన్నికను జరిపాకు తయారు చేయడం, తమ విధానాలను ప్రకటించడం మాత్రమేనని వారు అన్నారు

గుర్తింపు సమస్యను అధ్యక్షుడు కెన్నెడీ రేపు శ్వేతభవనంలో తన సంప్రదాయాలతో సమావేశములు చర్చించుచున్నారని తెలుస్తున్నది. తగ్గించిన అమెరికా సహాయాన్ని తిరిగి పునరుద్ధరించే సమస్యనుగూడా వారు పరిశీలించు తారు కమ్యూనిస్టులకు వ్యతిరేక కార్యకలాపాలకు ఇచ్చిన సహాయాన్ని పూర్తిగా యుద్ధ అధ్యక్షుడు దియం సరిగా వినియోగించకపోవడంతో సహాయానికి అమెరికా కోతపెట్టింది

ఇప్పుడు అమెరికా సంవత్సరానికి 500 మిలియన్ల డాలర్లు (200 కోట్ల రూపాయిలు) సహాయాన్ని దక్షిణ వియత్నాంకు ఇస్తున్నది దక్షిణ వియత్నాంలో కొత్తగా ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వ అమెరికా పైనిక, ఆర్థిక సహాయాన్ని రెట్టింపు చేయవలసినదిగా కోరుతున్నారట అంతమేరకు సహాయపడడం సాధ్యం కాకపోవచ్చునని అమెరికా అధికారులు అభిప్రాయపడి వున్నారు

కొత్తప్రభుత్వం వియట్‌కాంగ్‌ను వ్యతిరేకంగా యుద్ధం ప్రారంభించుమందని, దియం ప్రభుత్వపు అధికార దుర్వినియోగాన్ని తొలగించుకుంటుందనే విశ్వాసాన్ని అమెరికా ప్రభుత్వవర్గాలవారు వ్యక్తపరుస్తున్నారు

సంతోషకరమైన ఘటన కాకపోయినప్పటికీ, దియం ప్రభుత్వాన్ని కూలదోయడం అవసరమని అంతా అంగీకరిస్తున్నారు ఈ కుట్రలో అమెరికాకు సరుంధంలేదన్న విదేశాంగశాఖవారి ప్రకటనను దౌత్యవర్గాలుగాని, పత్రికలుగాని ఏవీ అంగీకరించడంలేదు.

సైగాన్ కొత్తప్రభుత్వం

దక్షిణ వియత్నామ్ కొత్త తాత్కాలిక ప్రభుత్వం రేపు ఏర్పడనున్నది. ఇందులో సెల్లురు సైన్యాధి పతులుండాలని తెలుస్తున్నది.

మంత్రివర్గం ఇలా ఏర్పడవచ్చు:

ప్రధానమంత్రి సుయెన్ థోకాథో.
ఉపప్రధాని పాల్ హ్యూబ్వాన్
రెండవ ఉప ప్రధాని. ట్రాన్‌వాన్‌లి
రక్షణమంత్రి జనరల్ ట్రాన్ వాన్‌థోన్
అంతరంగిక మంత్రి లోన్‌థాట్ దిన్
విద్యాశాఖమంత్రి జనరల్ ట్రాన్ వాన్ మిన్
సమాచార శాఖామంత్రి జనరల్ ట్రాన్ ఖు ఓచే

పాన్ హ్యూ క్వాన్ ఇంతకు ముందు హుయే చక్రవర్తి దావోదాయ్ ప్రభుత్వంలో సమాచారశాఖ మంత్రిగాను, రక్షణశాఖ మంత్రిగాను ఎనిమిదేళ్ళు గత అధ్యక్షుడు ఎన్‌గోదిన్‌దియంను తీవ్రమయిన వ్యతిరేకులలో కమ్యూనిస్టేతరులలో అయన ముఖ్యుడు 1960 లో దియంను విమర్శించే ప్రకటనపై

(మిగతా 5 వ పేజీలో)

మొరాకో - ఆల్జీరియాల మధ్య పోరాటాల విరమణ

ఆల్జీర్స్, నవంబరు 3

ఆల్జీరియా-మొరాకో సరిహద్దుపై సెగింగ్‌కు ఎదురుగావున్న ఆల్జీరియాగ్రామం వెనీయానిఫ్‌పై మొరాకో సైనికుల కాల్పులు నేటి సాయంకాలం ఏడు గంటలకు విరమించుకోబడ్డాయని ఆల్జీరియా వార్తాసంస్థ తెలుపుతున్నది.

మిశ్రమ యుద్ధవిరమణ కమిషన్ రేపు మొదటిసారిగా సమావేశమౌతుందని కొలంబేచార్ నుండి సమాచారం అందినట్లు తెలుస్తున్నది.

వెనీయానిఫ్ ప్రాంతంలో ఆల్జీరియా మొరాకోల మధ్య శతమ్ని దళాల భారీకాల్పులు నేటి సాయంకాలం 8 గంటలకు విరమించుకోబడ్డాయని రాబాత్‌లో అధికారులు ప్రకటన చేశారు ఈ కలహమ్నికాల్పులు ఉదయం ప్రారంభమయి సుమారుమధ్యాహ్నం వరకు తీవ్రంగా జరిగాయి. ఇరు పక్షలకు సంబంధించిన నష్టాలు, మ

విశాలాంధ్ర

వ్యవసాయ కార్మికులకు బంజర్ల పంపకం

భూమిలేని వ్యవసాయదారులకు సాగుచేసుకునేందుకు భూమి యిచ్చి, పునరావాసం కలిగించాలనే మూడవ ఎంచర్షిప్రణాళిక లక్ష్యాన్ని అమలుజరిపేందుకు అనేకరాష్ట్రాలు ఎలాంటి ప్రయత్నమూ చేయలేదు. ప్రణాళిక సంఘ నివేదికలనుంచే ఈ వాస్తవం బయటపడుతోంది

యాభైలక్షల ఎకరాలను ఏడు లక్షల వ్యవసాయదార్ల కుటుంబాలకు పంపకం చేయాలని, జీవనోపాధి కలిగించి తోడ్పడాలని మూడవ ప్రణాళిక సూచించింది ఇందుకు రాష్ట్ర ప్రణాళికల్లో 3 కోట్ల 67 లక్షలను, కేంద్ర స్కీములకు 7 కోట్ల రూపాయలను ప్రణాళికా సంఘం కేటాయించింది

పదమూడు రాష్ట్ర ప్రణాళికల్లోనూ భూమి పంపక స్కీములు చేర్చబడ్డాయి. కాని వాటిని అమలు జరపడానికి చేసిన కృషి మాత్రం శూన్యమనే చెప్పాలి. అందువల్లనే ప్రణాళిక మొదటి రెండుసంవత్సరాల్లోను దేశం మొత్తంపైన 20 వేల కుటుంబాలకు మాత్రమే భూమి కేటాయించారు కేంద్ర ప్రభుత్వ ఎఫికాలు అమలుజరిగినపుడు మరో 80 వేల కుటుంబాలకు లభ్యమవుతుండవు.

అంతేకాదు. ఈ కార్యక్రమం అమలు జరగకపోవడానికి కారణం రాష్ట్ర ప్రభుత్వాల అలసత్వమే కారణమనికూడ ప్రణాళికా సంఘ నివేదిక తెలుపుతోంది. అనేక రాష్ట్ర ప్రభుత్వాలు తమప్రాంతంలో భూమి లేని వ్యవసాయదార్ల కుటుంబాల సంఖ్యలను సేకరించడానికి సైతం ఎలాంటి చర్య తీసుకోలేదు. అంటే వ్యవసాయ కూలీలకు భూమి పంచి జీవనోపాధి కలిగించడంలో రాష్ట్ర ప్రభుత్వాలవైఖరి ఎంత దారుణంగా వుందో బోధపడుతుంది

దీనికి కారణం ఏమిటి?

రాష్ట్ర మంత్రివర్గాలలో బడా భూస్వాముల ప్రతినిధులే ఎక్కువగా పెత్తనం వహిస్తున్నారు వ్యవసాయ కూలీలకు పునరావాసం కల్గించడమంటే తమ స్వార్థ ప్రయోజనాలకు నష్టంకలుగుతుందని బడాభూస్వాములకు సహజంగానేదుగ్గా వుంటుంది అందుచేతనే ప్రణాళిక సూచించిన పరిమిత లక్ష్యమైనా అమలు జరుపకుండా రాష్ట్ర మంత్రివర్గాలు అడ్డుపడుతున్నాయి.

అందుచేతనే ప్రణాళికా సంఘం సూచించిన మేరకైనా భూ సంస్కరణలు అమలు జరుగలేదు. కమతాలను పరిమితంచేసే ప్రతిపాదనలు బుట్ట దాఖలయ్యాయి భూస్వాముల నుండి అదనపు భూమిని ప్రభుత్వం స్వాధీనంచేసుకుని, భూమి లేని వ్యవసాయదారులకు పంచడమనే ధ్యేయం ఎచటా సుతరాం నెరవేరలేదు చివరకు ప్రభుత్వాధీనంలోవున్నసాగుకు లాయకైన బంజర్ల పంపకం కూడ అమలు జరుగలేదు.

ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం ఈ సమస్య విషయంలో అనుసరించుతున్న వైఖరినే తీసుకుందాం. వ్యవసాయ కూలీల పునరావాసానికి ఎలాంటి ప్రయత్నమూ చేయలేదు. అనేక సంవత్సరాలుగా లంకభూములను సాగుచేస్తున్న ఫీల్డ్ లేబర్ కో-ఆపరేటివ్ సొసైటీలకు అన్యాయం చేసింది. ప్రభుత్వ అధీనంలోవున్న లంకభూములను వేలం పాటపేరుతో భూస్వాములకు, ధనిక రైతులకు ధారాదత్తం చేసింది అధిక పంటల కార్యక్రమంక్రింద రెండో ప్రపంచ యుద్ధకాలంనుంచీ బంజర్లను సాగుచేస్తున్న వ్యవసాయ కూలీలను, పేదరైతులను తొలగించింది ఆ భూములను రాజకీయ బాధితులనే సాకుతో తమ పార్టీ అనుచరులకు కట్టబెట్టింది.

ఇంతటితో ఆగలేదు. సాగుకు లాయకైన బంజర్లు, కాయిజమాలు ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 30 లక్షల ఎకరాలున్నాయి. వీటిలో ప్రాజెక్టుల నిర్మాణం ఫలితంగా నీటి వసతులు ఏర్పడిన బంజరు భూములను వ్యవసాయకూలీలకు పంచరాదని మంత్రి వర్గం ఉత్తరువు జారీచేసింది వాటిని ఖరీదుకు అమ్ముతామనీ, వేలం పెడతామనీ ప్రభుత్వ ప్రతినిధులు పరస్పరకాల ప్రకటనలు చేశారు నమయాల్లో చేశారు ఇందులో ఏ పద్ధతిని అనుసరించినా నీటివసరులున్న బంజరు భూములు అర్హత స్తోమతు గలిగిన ధనిక భూస్వాముల హస్తగతమౌతాయేగాని, పేదరైతాంగానికి ఏమాత్రం దక్కవు

ప్రస్తుతం అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులుగావున్న శ్రీ సంజీవయ్య ప్రదేశ్ ముఖ్యమంత్రిగా అధికారం స్వీకరించిన కొత్తలోజుల్లో ప్రభుత్వాధీనంలోవున్న బంజర్లను వెంటనే పంచుతామని ప్రకటన మాత్రం చేశారు నీటి వసరులున్న భూమి రెండెకరాలు, మెట్టభూమి అయితే బదెకరాలు చొప్పున వ్యవసాయ కూలీ కుటుంబాలకు పంచుతామని వాగ్దానం చేశారు. కాని ఆ వాగ్దానాలను అమలుజరిపేందుకు సంజీవయ్య మంత్రివర్గం ఎలాంటి చర్యా తీసుకోలేదు. తదనంతరం అధికారానికి వచ్చిన సంజీవరెడ్డి మంత్రివర్గం ఆ పూనే ఎత్తలేదు.

ఇదేవిధంగా ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు కూడ వ్యవహరించడంవల్లనే భూమిలేని వ్యవసాయదారుల పునరావాస కార్యక్రమం ప్రణాళిక సూచనల మేరకైనా అమలు జరుగక పోవడానికి కారణం రాష్ట్ర మంత్రివర్గాలపైన బడా భూస్వాముల ప్రాబల్యం తొలగినపుడుగాని ఇలాంటి ప్రమాదాలకు అవకాశం లేకుండా పోదు.

దేశాలలో సమావేశమైన రాష్ట్ర వ్యవసాయకార్మిక మహాసభ బంజర్ల పంపకం, కూలీరేటు పెంపుదలకు ప్రజా పోరాటాలను ప్రారంభించాలని తీర్మానాలను చేసింది. ఇందుకు ప్రజా సమీకరణకు పూనుకుంటుందనీ. ఇతర పీడిత ప్రజల సహకారాన్ని సమకూర్చుకుంటుందనీ ఆశించుతున్నాము ప్రజాస్వామిక శక్తుల తోడ్పాటుతో వ్యవసాయకూలీల పేదరైతుల న్యాయమైన హక్కులను రక్షించే కృషిలో విజయం సాధించుతుందని విశ్వసించుతున్నాం.

ప్రజల తక్షణసమస్యలకై జరిగే పోరాటాలకు చేయూత

అభ్యుదయవాదులకు కమ్యూనిస్టుపార్టీపిలుపు

జాతీయసమితి రాజకీయ తీర్మానం పూర్తి పాఠం

[కార్మికులు, రైతాంగము, మధ్య తరగతి ప్రజలు తమ తమ సమస్యల పరిష్కారానికై సాగించే పోరాటాలకు దేశంలోని అభ్యుదయ వాదులందరూ అండదండలిచ్చి, దేశంలో మితవాద శక్తులకు ప్రజావ్యతిరేకంగా చేయటానికి, దేశం అభ్యుదయ పథంలో పురోగమించడానికి తోడ్పడాలని ఇటీవల ఢిల్లీలో సమావేశమైన కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి తీర్మానించింది. తీర్మానాన్ని పి. టి. ఐ. వార్తాసంస్థ అందించిన మేరకు క్లుప్తంగా లోగడ ప్రచురించాము. తీర్మాన పాఠం నేడు ప్రచురిస్తున్నాం.-సం]

జాతీయ, అంతర్జాతీయ రంగాలలో యిటీవల కలిగిన కొన్ని ప్రముఖమైన పరిణామాలను భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి సంతృప్తితో గమనించుతోంది తిలకరికామాలు ప్రజల సంక్షేమానికి నికరమైన ప్రాముఖ్యతను కల్గిస్తున్నవి.

అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందం అంతర్జాతీయ ఉద్రిక్తతల తగ్గింపు దిశగా విజయమైన ముందడుగు. యుద్ధోన్మాదశక్తులకు ప్రతిగా శాంతిశక్తులకు ఆనాటి విజయం. తద్వారా నిరాయుధీకరణ, శాంతిస్థాపన సాధన కోసం సాగే ఉద్యమం బలపడడానికి నూతన వాతావరణం ఏర్పడింది.

దేశీయరంగంలో చైనా దురాక్రమణ జరిగిన తొలిదశలో పెద్దపెట్టున వాగిన సామ్రాజ్యవాద తుతంత్రాలకు, దుష్టులన్నాగాలకు,అనుసరిస్తున్న వాతావరణంలోనిచింది శరాదు అవన్నీ క్రమక్రమంగా బట్టబయలవుతున్నవి వాటిపట్ల ప్రజాస్వామ్యయుతమైన ప్రతిఘటన యెదురౌతున్నది. కాశ్మీర్‌ను పాకిస్తాన్‌కు తట్టబెట్టేటందుకు, మన దేశ తటస్థ విదానాన్ని భగ్నం చేసేటందుకు, సామ్రాజ్యవాదులు జరిపిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. మన దేశాన్ని వారు తమ ఆకాశగొడుగు పథకం క్రిందకు రాబట్టలేకపోయారు చివరకు వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందాన్ని కూడా నిలుపుకోలేకపోయారు ఇవన్నీ ముఖ్యమైన వాస్తవాంశాలు.

మితవాదుల వెనుకడుగు

మితవాద అభివృద్ధి నిరోధకశక్తులు కాంగ్రెసులోనూ, వెలుపలగూడా బాగా పాడుకోనే వున్నప్పటికీ వానికి యిటీవల పెద్ద ఝడుపు దెబ్బ తగిలింది: అభ్యుదయకర శక్తులు పుంజుకో నారంభించాయి అభివృద్ధి నిరోధక తత్వానికి మూల స్తంభాలుగా నిలిచిన మురార్జీ దేశాయ్ పాటిల్ శేంద్రమంత్రివర్గం నుండి తొలగిందబడ్డారు ప్రజాస్వామికి ఉద్యమానికి దీని ప్రాముఖ్యతను ఏమాత్రంతక్కువ అంచనా వేయడం తగదు

నిర్బంధపొదుపు, బంగారం కంట్రోలు పథకాలలో జరిగిన ముఖ్యమైన సవరణలు, కొన్ని రాష్ట్రాలలో భూమి శిస్తుపై అదనపు సర్‌చార్జీల ఉపసంహరణ, పేదిత ప్రజానీకానికి నికరమైన ప్రమోజనాన్ని చేకూర్చుతవి

అధిక సన్నులకు దరలకు, గుత్తపెట్టుబడి దారి స్వార్థపరవర్గాలు జరుపుతున్న దాడులకు వ్యతిరేకంగా ప్రజాదాహళ్ళం కార్యాచరణకు దిగి, వారి ఆందోళన, మహావిజ్ఞాపనపత్రంపై సంతకాలవుద్యమం, ఢిల్లీయాత్ర, బొంబాయి బంద్, కలకత్తా సార్వత్రిక సమ్మెల రూపంలో వ్యక్తమైన పూర్వరంగంలో యీ మార్పులు జరిగినవి

రాజకీయ ఆర్థిక సమస్యలపై కాంగ్రెసు విధేయాలు, తేడాలు పొడసూపుతున్నవి, ఇది ముఖ్యమైన పరిణామం

అయితే అభివృద్ధి నిరోధక శక్తులకు సంతవించిన కొన్ని వరాజయాలను చూచి మితవాద వర్గాలనుండి ప్రమాదంతొలగిపోయిందని అర్థం చేసుకోవడం తగదు దేశాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఆటంకం కల్పించే గుత్తపెట్టుబడిదారీ స్వార్థపర శక్తులు యాజమాన్యాలకు బలంచేకూర్చే విధానాలనుండి నిర్ణాయకంగా పైకొలగడం జరుగనంతకాలం మనదేశీయ విధానాలలో నిజాయితీతోకూడి అవిధమైన మార్పురానంతకాలం, మితవాదులనుండి ప్రమాదం కొనసాగుతూనే వుంటుంది

జాతీయ పరిస్థితులలో క్రియాత్మకంగా జోక్యం కల్పించుకొని, అభివృద్ధినిరోధకులకు ప్రజల, అభ్యుదయకర శక్తులకు అనుకూలంగా దేశీయవిధానాలలో నిర్ణయాత్మకమైన మొగ్గుదలను కొనివచ్చే పనిచేయాలి వర్తమాన జాతీయ రంగంలో కమ్యూనిస్టుపార్టీకి పెద్దబాధ్యతవున్నవి.

నేటి కర్తవ్యాలు

ఈ నదవకాశాలను వినియోగించుకుంటూ, ప్రస్తుత పరిస్థితిలో అభివృద్ధి పొందించేందుకు యీ క్రింది కర్తవ్యాలను అమలు జరపాల్సి వుంది

"మితవాదాన్ని ఓడించాలి"

దేశీయ మితవాదవర్గానికి తాత్కాలికంగా కొన్ని వరాజయాలు మాత్రం కలిగాయి అవి పూర్తిగానిర్మూలించబడలేదనిగుర్తుంచుకోవాలి మితవాద అభివృద్ధి నిరోధకులను వ్యతిరేకంగా జరిగే పోరాటం విజయవంతం కావాలంటే, మిగతా దేశభక్తియుత ప్రజాస్వామిక శక్తులన్నింటినీ పార్టీ, సిద్ధాంత భేదాలు ఎన్ని వున్నప్పటికీ విధిగా కలుపుకురావాలి.

సమస్యాత్మకంగా, వారందరికీ ఆమోదయోగ్యమైన పోరాట పద్ధతులను స్వీకరిస్తూ, వారందరినీ కార్యాచరణలోనికి సమీకరించేటందుకు, కార్యాచరణలో ఐక్యతను సాధించేటందుకు కమ్యూనిస్టు పార్టీ కృషిని తీవ్రం సాగిస్తుంది

ఇతర ప్రజాస్వామిక శక్తులన్నింటితోనూ కలిసి, సామ్రాజ్యవాదుల కుట్రలకూ, కూహకాలకు వ్యతిరేకంగా, మత ప్రసక్తిరహిత ప్రజాస్వామ్యం, ప్రణాళికా విధానం, ప్రభుత్వరంగంలో పరిశ్రమల స్థాపన, తటస్థ నీతి మొదలైన మౌలిక విధానాల పరిరక్షణకు కమ్యూనిస్టుపార్టీ పుద్యమాన్ని కొనసాగిస్తుంది

కొలంబోరాష్ట్రాల ప్రతిపాదనల ఆధారంగా భారత-చైనా ఎరిహద్దు వివాదం పరిష్కారం కావాలని కమ్యూనిస్టుపార్టీ ఆందోళన చెస్తుంది

"మితవాద విధానాలు మారాలి"

స్వప్రయోజనపర వర్గాలకు పదే పదే నిరంతరంగా సౌకర్యాలు, సౌఖ్యాలు చేకూర్చుకొన గల్గినందుకు వల్లనే దేశంలో మితవాద వర్గాలు బలపడగలిగాయి ఫలితంగా ప్రజా సామాన్యంలో నిస్పృహ, విస్తారిణ యేర్పడ్డది వారి న్యాయ పూరితమైన అసంతృప్తిని, ఆందోళనను, అభివృద్ధి నిరోధక శక్తులు తమ వాదాలుబరంలో స్వీయ ప్రయోజనాలకు అనుగుణంగా వినియోగించుకోగలిగాయి

కాంగ్రెసులోనూ, వెలుపలకూడా, మితవాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటం సఫలం కావాలంటే, అభివృద్ధినిరోధక విధానాలను సమగ్రంగా విస్తరించాల్సివుంటుంది జాతి అంతా ఆమోదించిన అభ్యుదయకర విధానాలను ఆచరణలో పెట్టాల్సివుంటుంది.

కమ్యూనిస్టుపార్టీ యిలాంటి మార్పుంకోసం ఆందోళనచేయడంతో మాత్రమే పూరకుండదు కాంగ్రెసులోనూ, బైటాగూడా అభ్యుదయకర శక్తులు ఐందుకోసం ప్రదర్శించే పొందికను అభ్యర్థిస్తుంది, సనుర్థిస్తుంది.

దేశంలో అత్యవసర పరిస్థితి రద్దుకు కమ్యూనిస్టు దీక్షాయత్నం విమిదుకు కమ్యూనిస్టుపార్టీ పుద్యమాన్ని కొనసాగిస్తుంది.

ప్రజా ప్రయోజనాల భద్రత

గ్రామీక ప్రజానీకపు ప్రమోజనాలను దృఢంగా పరిరక్షించేటందుకు, ప్రజా సంక్షేమానికి సంబంధించిన ముఖ్యమైన కీలకమైన కొన్ని సమస్యలపై భారీ యెత్తున పుద్యమాలు నిర్వహించాల్సివుంది. అలాంటి పుద్యమాల నిర్వహణకోసం ప్రజాసంస్థలన్నీ ఐక్యం కావాలని జాతీయ సమితి ఆశిస్తోంది.

తమ నిత్య జీవితంలోని వాస్తవ అవసరాల దృష్ట్యా, తమ పరిస్థితి మెరుగుపరచుకోవాలనే ఆకాంక్షతో భారత కార్మికవర్గమూ రైతాంగమూ గుత్తాధిపత్య వర్గాలపై తమపై మోపుతున్న భారాలకు వ్యతిరేకంగా పరిగ్రహించి, తమ పోరాటాలు జరిపేటందుకు సిద్ధమవుతున్నవి

గుత్తాధిపత్యవర్గాన్ని బలహీనపరచేటందుకు ఆ వరం దురాశతో రాజీపడకుండా అడ్డేటందుకు ప్రజల హక్కుల పరిరక్షణకోసం పోరాటం అత్యవసరమవుతోంది జీవితావసర వస్తువుల ధరలు అవాస్తవస్థాయికి పెరిగినా, ఈ పెరుగుదలను అరికట్టడం కార్మికులు వేతనాలుగాని వారికి చెల్లించే అధికధరల అలవెన్సులుగాని హెచ్చింప బడలేదు తద్వారా గుత్తపెట్టుబడి వర్గాలు అపారంగా లాభపడుతున్నవి

భారతీయ కార్మికవర్గం నిర్మాణయుతమైన అనేక పరిశ్రమల్లో జీవనవ్యయ సూచికలతో జతచేయబడిన అలవెన్సులకార్యాన్ని సాధించుకొంది, అయితే వారు సాధించుకొన్న యీ ఫలితాన్ని వమ్ము చేయడంలో గుత్తపెట్టుబడిదారీ వర్గాలు కృతకృత్యమైనవి ఈ వర్గాలు, జీవనవ్యయ సూచికలను తయారుచేసే ప్రభుత్వ యంత్రాంగంపై తమ ప్రభావంతో దరల వాస్తవ పెరుగుదలను ప్రతిబింబింపకుండా జీవనవ్యయ సూచికలను తయారుచేయించి గట్టుతున్నవి, వీరి యీకుట్ర ఎలితంగా కార్మికులకు, అలవెన్సు రూపంలో న్యాయంగా చెందవలసిన కోట్ల రూపాయల మొత్తం ఎగవేత జరుగుతోంది వేతనాల పెరుగుదల ఆరికట్టబడి, మార్పులేని అధిక దరల అలవెన్సుల పద్ధతి అమలుజరుగుతున్న పరిశ్రమల్లో, కార్మికవర్గం అపారమైన దోపిడీకి గురౌతూవుంది, గుత్తపెట్టుబడిదారీ సంస్థల అధికలాభాలకు అడ్డులేనిస్థితి సాగుతోంది

అన్ని పరిశ్రమలలోనూ అధికధరల అలవెన్సు, జీవనవ్యయసూచికలతో జతచేయబడాలనీ, అసూచికలు లోపభూయిష్టంగా వున్న సందర్భాలలో వాటికి సవరింపు జరగాలనీ ఆందోళన జరుగుతోంది. బొంబాయి బంద్ సమ్మెపోరాటంలోని కోర్కెలలో యిది ఒకటి మహారాష్ట్రప్రభుత్వంయీసమస్యను పరిశీలించేటందుకు ఒక దర్యాప్తు సంఘాన్ని యేర్పాటు చేసింది. బ్యాంకు బ్యాంకు కూడా అన్ని పరిశ్రమలలోనూ జీవనవ్యయ సూచికలతో జత చర్చిన అలవెన్సు పద్ధతి అమలు జరగాలని ధిమాండు చేస్తున్నది ఈ కోర్కె సాధించబడితే, గుత్తాధికార సంస్థల ప్రాబల్యంపైన, అవి పొందే అధికలాభాలపైన అదుపు నిర్పడుతుంది, దేశ వ్యాపితంగా వేతనాల స్థాయిలో గూడా పెంపుదల యేర్పడుతుంది. ఫలితంగా దేశంలో అధికోత్పత్తికి, మొత్తంపైన జాతీయ ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనం కల్గుతుంది.

కార్మికవర్గ దేశవ్యాపిత కార్యాచరణ

అందుకని యీ సమస్యపై భారత కార్మికోద్యమాన్ని దేశవ్యాపితంగా కార్యాచరణ కోసం సమీకరించాల్సి వుంది.

జీవన వ్యయసూచిక సవ్యమాట బాటి ఆధారంగా అధికధరల అలవెన్సు యేర్పాటు సమస్యపై దేశవ్యాపితంగా ఒకరోజు ఆసమ్మతి సమ్మెకోసం, కార్మికసంఘాలన్నింటినీ ఐక్య కార్యాచరణకు సమీకరించేందుకు మన కార్మికసంఘాల కార్యకర్తలు పూనుకోవాలి

వేతనాలు, అలవెన్సుల చెల్లింపు విషయంలో ప్రభుత్వరంగం పరిశ్రమల వ్యవహరణ చాలా గర్హనీయంగా వుంది ఈ రంగంలో ఉత్పత్తి లక్ష్యాలు పూర్తిగావడమేగాక, అవి అధిగమింపబడు తున్నప్పటికీ జాతీయ ప్రయోజనాదృష్ట్యా యీ రంగం రాజకీయ ప్రాముఖ్యతనుగుర్తిస్తూ దానిని వృద్ధిచేయడానికి కార్మికవర్గం ముందుకు వస్తున్నప్పటికీ, యీ రంగాన్ని నిర్వహిస్తున్న పెత్తందారీ వుద్యోగి వర్గం మొత్తంపైన కార్మికవర్గ జీవితపరిస్థితికి హానికల్గించే పద్ధతులనే తరచుచేపట్టుతూవుంది

ఉదాహరణకు, ప్రభుత్వరంగంలోని ఉక్కు పరిశ్రమలో,ప్రభుత్యోద్యోగులుచేస్తే అధికధరల అలవెన్సు రేటుమాత్రమే అమల్లోవుంది జాతీయార్థిక విధానంలో ఉక్కు ఉత్పత్తికి ప్రభుత్వ కార్యాలయాలలోని పనికి వ్యత్యాసం లేదన్నట్లు అధికారులు ప్రవర్తిస్తున్నారు.

ఈ పరిస్థితి దృష్ట్యా, ప్రభుత్వరంగంలోని పనివారంతా ఎయిటీటురంగం పరిశ్రమల్లో వారితో కలిసి, అధికవేతనాలకోసం, జీవన వ్యయసూచికలతో జతపరిచిన అలవెన్సు కోసం కృషిచేయాల్సి వుంది

కార్మికవర్గాన్ని వేధిస్తున్న యితరవమస్యలు అనేకంవున్నప్పటికీ యీసమస్యనుతక్షణ, అత్యవసరసమస్యగా పరిగణించాలి.

దీనితోబాటే, అన్ని పరిశ్రమల్లోనూ, ప్రతి సంవత్సరం ఒక నెల బోనస్ విధిగా చెల్లించే పద్ధతి యేర్పడాలి. అంద్రతి యీ సంవత్సరం నుండే అమలు జరగాలి

రైతాంగ సమీకరణ

కార్మిక వర్గంతో బాటే అధికారిక ఆర్థిక తదిర భారాల విధింపుకు వ్యతిరేకంగా రైతాంగాన్ని కూడా సమీకరించి కార్యచరణను చూపుకొనేలా కృషిచేయాలి నిర్బంధ పొదుపు పథకం రైతాంగానికి వర్తింపజేయడం పోవడం వారికినిస్వంతయంగాసౌఖ్యమే అయితేవారిపై భూమిశిస్తు సర్‌చార్జీలు అమలు జరుగుతున్నవి జిల్లా పరిషత్తులు అనేక ఆర్థిక విధింపులు అమలు జరుపుతున్నవి ఈ విధింపులన్నింటినీ తొలగించేందుకు అనేక రాష్ట్రాలలో పోరాడాల్సివుంది

భూవసతితో సంబంధమున్న రైతాంగానికి, కౌలుదారులకూ వ్యవసాయ కార్మికులకు సంబంధించిన వివిధ సమస్యలన్నీ దరల సమస్యతో ముడిపడివున్నవి

రైతాంగం ఎండించే ఆహారదినుసులకు జూట్, పత్తి, చెరుకు పొగాకు మొదలయిన వ్యాపారఎంట లన్నింటికీ ఎనమైన దరలు రాబట్టాలి ఆహారపంటల కొరత, గుత్త వ్రయివేటు వ్యాపార్లు యీ ధాన్యాల వ్యాపారంలోజరిపే దోపిడీవ్యాపారం ఎలితంగా రైతాంగం అనేక యిబ్బందులకు లోనౌతోంది వ్యవసాయదారులకు ఉచితమైన దర లభించడం లేదు మరోవైపు, నిత్యావసరాలకు తిండి గింజల కొరత వుంటున్నది. వారిపై అధిక దరలు ఎలాగు చేయబడుతున్నవి. ఇందుకు ఉదాహరణగా ఎత్తిన ఆదాయం చెల్లించే వ్యాపార పంటల విషయంలో పరిస్థితి మరింత దారుణంగా వుంది.

ఈ వ్యాపార పంటల పైనే గుత్తవ్యాపారులు, బ్యాంకర్లు అధిక లాభాలు గుంజుకున్నారు. రైతాంగం తమ పంటను అమ్ముకొనే తరుణంలో వాటి దరలను కృత్రిమంగా తగ్గించి,రైతాంగం కష్టార్జితాన్నిదోచివేస్తున్నారు, పంటలను నిలువచేసేని, ఆ నిల్వల ఆధారంగా అట్టా వ్యాపారం చేస్తూ అధిక లాభాలను సంపాదిస్తున్నారు

ఎన్నో సుందరదృశ్యాలు తన్నిండాయి. ఇటలీ ప్రజలు ఆదృశ్యవంటులనీ, తమప్రాంతాన్ని ఇటలీతో మార్చుకోడానికి వారు ఇష్టపడరని విదారభావాన్ని వ్యక్తంచేశారు మాక్రామీడ్. ఆయన నివసించేప్రాంతం ఎడారులకు ఎదారిగేయాలకు ప్రసిద్ధి

మేము కాప్రి తీరాన ఆగాం. ఇది చిన్న ద్వీపం చక్కగా అలంకరించుకున్న స్త్రీ పురుష యాత్రికులు, విచిత్రమైన చిన్న పెద్దా టోపీలు, వీధిగాయకులు, గొంతువిప్పి బిగ్గరగా పాడేపాటలు, ప్రత్యేకంగా తయారు చేసిన స్ట్రాంగ్ కాఫీ ముమ ఘుమలు-ఇదీ మేం అక్కడ కన్నవీ, విన్నవీ, అఘ్రాణించినవీ ఇంకా అందమైన స్త్రీలు, బాలికలుకూడా చాలా మంది ఉన్నారు:

"వాళ్ళ వంక చూస్తూ మెడలు విరగ గొట్టుకోకండి" అని హాస్యంగా అన్నాడు ఇటలీకి చెందిన గైడ్. 'వాళ్ళధనికయూరోపియన్లు ఇక్కడ వారు శాశ్వతంగా విశ్రాంతి తీసుకుంటున్నారు' అని అన్నాడు. అతని చూపుల్లో క్రోధం కన్పించింది.

ఇక భారతమ్యాల సంగతి!

చిన్నతోర్పుదనంనుంచి ప్రెజిడెంరంగసముద్రం లోకి అందమైనచిన్నపడవొచేగంగాపోయింది దాని పైన మంచిదుప్పటిని వేసుకున్న ఒక వ్యక్తి ఉన్నాడు

ఆయనదుప్పట్లిప్పేంవర్ణించబోవడంలేదు కాని అతడు హాస్కోటలన చిత్రోత్సవాలకు వచ్చిన నటుడు టోర్నిర్జర్జిన్ ధరించిన దుప్పటులాటివి వేసుకొన్నాడు 600 హాట్సు పవడఇంజనుల ఆనౌక అతివేగంగా పోయింది. అద్దంలాటిసముద్రంమీదుగా ఆనౌపోవటం ఎంత ఉత్సాహంగా ఉంటుంది

మేము వెనక్కి తిరిగి చూచాం. ఐదినిండా కొయ్యాయిక్కలూ తుక్కు ధూళితో కాప్రీలోని ఇండ్లఎత్తున దాదాపు నింపిన ఐదీని గుర్రాలు లాగక మనుష్యులే లాగుతున్నారు

జీవిత తారతమ్యం

నీలిలో బెట్టీ అనే అమెరికా స్త్రీని కలుసుకున్నాం చిత్రకళను, కవితను అభ్యసయనం చేయడానికి వచ్చానని, తనను తానే పరిచయం చేసుకొంటూ ఆమె చెప్పింది. ఆమెకు 40 ఏళ్ళకు పైన ఉంటాయి నెమ్మదిగా తన చేతులకూ కాళ్ళుఆలివ్‌ఆయిల్ రుద్దుకొంటున్నది శరీరాన్ని మృదువుగా ఉంచుకోడానికి అలా చేస్తున్నానని అంది

మరొకప్రక్క ఒక ఆలివ్ చెట్టుచుట్టూ పాకతో త్రవ్వుతున్న వృద్ధస్త్రీని చూశాం. మావంక నిర్లక్ష్యంగా చూసిందామె హఠాత్తుగా ఆమె నితారుగానిలబడింది-సాధారణంగా రైలు స్త్రీ-అలాచేయగలదు-బండబారినసదుటి నుండి

ఎడ్జు బీ, వి. మాత్వెయెవ్

చెమటను ఒక్క ఊపుతో తుడుచుకొంది

నేపుల్స్‌లేవు అమెరికా ఆరవశాఖాధికారం రైట్లతో వెలుగుతోంది ఇటలీ ప్రశాంతంగా నిద్రపోగలదు, ఈ రైట్లు మత్తు నిద్రకల్గించే విలాసన్నించాయి. రేవు ముఖద్వారంలో తప్పుత్రాగిన అమెరికా వైనికులు దారి పోతున్న కాల్ల కిటికీల్లోకి విస్కీ-సీసాలను విసరి వేస్తున్నారు వికటంగా నవ్వుతూ దారిని పోయే కాల్లమైన ఉమ్మి ఊస్తున్నారు అయినా ఇటలీ ప్రశాంతంగా నిద్ర పోగలదు తప్పు త్రాగిన నావికుడు చేసిన చేష్టలకు భయపడి కాదు యజమాని మోటారును ఏదో ఒక ఇంటికి తీసికొట్టినప్పటికీ దానిని ఏదో మామూలు 'కారు ప్రమాదం' క్రింద జమ కడతారు.

రాజకీయ తారతమ్యాలు

మా ప్రయాణంలో కొన్ని రాజకీయ తారతమ్యాలను కూడా చూశాం. పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ ఆడినావర్ రోమునుండి విమానంలో వెళుతున్నారు. జర్మన్ డెమొక్రటిక్ రిపబ్లిక్ ప్రతినిధులు (వీరికి నేపుల్సులో హృదయపూర్వక స్వాగతం లభించింది) ప్రఖ్యాత మహనీయుకు వచ్చిన ఇతర పాత్రికేయులతో పాటు నేపుల్సులో అడుగిడారు.

. విభిన్న అభిప్రాయాలు, సామాజిక, మతదృక్పథం కల్గిన వారమంతా ఆల్జీరియా గడ్డపైన కలిశాం. 'లాహ్యూమనైట్' (ఫ్రెంచి కమ్యూనిస్టు పత్రిక) సంపాదకుడు ఆంద్రియో లామాయియన్ పత్రికా సంపాదకుడు సోవియట్ వాంగ్‌సాంగ్ రాకుమారుడు, సోవియాటువెంది అటిచెస్ట్రవెన్ ఫ్రంట్ పత్రికా సంపాదకుడు కృష్ణోల్‌స్కీ, మెక్సికో పత్రికాసంపాదకుడు విదేశ సంబంధాల కమిటీ అధ్యక్షుడు లూయా స్వారెజ్, పోలిష్‌రచయిత పుట్రామెంట్ మొదలైన మేమంతావిభిన్నులకు చెందినవారమైనా ఈ దీర్ఘ యాత్రను ఒకే ఒక ఆశయంతో కొనసాగించాము అది ప్రపంచంలో శాశ్వత శాంతిని నెలకొల్పడం సాధ్యమే."

అయితే పాశ్చాత్య పత్రికల వ్యాఖ్యలను చూసినట్లయితే మాకు "స్నేహ" లేదట ఆఫ్రికా తీరానికి, పశ్చిమాసియాకు మమ్ముల్ని ఎవరో వెళ్ళేటట్లు చేశారట. రాజకీయ సామాజిక సమస్యలపైన మమ్ముల్ని మాటాడమనీ, వలస విధానాన్ని యుద్ధాన్నీ అంతం చేయమనిపిలిచాను మాస్కో అన్నాత్మ నిషేధపు ఒడంబడిక మంచి చర్యఅని అయితే అంతటితోనే ఆగక మరికొన్ని మంచిచర్యలను తీసుకోవాలనీ మాచే ఎవరో చెప్పించారట ఆ పత్రికలలా వ్రాశాయి ఆహ్వానం ఎంపినప్పటికీ మా నౌకపై స్నేహపూర్వక చర్చించి తీవ్రమైనవాద వివాదాలు కొనసాగించడానికి నిరాకరించిన వారు మాత్రం స్నేహపూర్వక పాత్రికేయులని వారు వ్యాఖ్యానించారు "ఇతమెనాగ్లో" డైలీ టెలిగ్రాఫ్, న్యూయార్క్ డైలీ న్యూస్ లాంటి పత్రికలు వెకిలిరాతలు వ్రాశాయి కాని లిట్వా నౌకపై వివిధదేశాల పాత్రికేయుల మైపువైఖర్ల టిక్‌టిక్ మధ్యలో ఇలాంటివాళ్ళ రాత అస్పష్టమైపోయింది.

చిత్తశుద్ధితోవచ్చి ప్రయాణం చేసేవారికి లిట్వాలో కావలసినంత స్థలం లభించింది ఆక్కడ విచిత్రమైన అనుభూతి కల్గింది దానిలోని రేడియో కేంద్రం సంగీతంగాక కార్యక్రమాలను మాత్రమే ప్రసారంచింది చిత్రకారులు, కార్టూనిస్టులు విశదకాశీలకు వేరే గదుల్నిచ్చారు తల్లి బిడ్డలకు విలువనించే గదిని ఎత్తికా కేంద్రం తీసుకొంది కేమరామేన్, చదువు చిత్రకారులు వివిధ ప్రదేశాలను ఆక్రమించారు. సాయంత్రం పూట లిట్వాలోని ప్రయాణీకులంతా నౌక ఉపభాగంపైకి వచ్చేవారు ఒకప్రక్క సముద్రం ఉప్పుగాలి పోరుసవీస్తుండగా, హంగేరి ఘనా జపాన్, పోలెండ్, సోవియట్ యూనియన్ బ్రోరియా, మెక్సికో దేశాల పాటలను సమిష్టిగా గానం చేసేవారు.

సమిష్టి లక్ష్యం

ఈ మహాసభలోని ప్రతినిధులు విభిన్న భాషల్లో ప్రసంగించిన వారందరికీ ఒకే లక్ష్యం ఉంది. ఉత్తర రొడీషియాకు చెందిన ఒకయువ ఆఫ్రికా పాత్రికేయుడు దిల్‌ప్రిడ్ పీరీ అన్నట్టు "ఈ రోజుల్లో స్వేచ

ఆంధ్రలో సహవిద్యకు నాంది ప్రస్తావన చేసిన రఘుపతి వెంకటరత్నం నాయుడుగారు

ఆంధ్రదేశంలో స్త్రీల విద్యావివృద్ధికి, వారి అభ్యున్నతికిపాటు పడిన మహనీయులలో రఘుపతి వెంకటరత్నంనాయుడుగారు ఒకరు. వారు మొదటిసారిగా 1911 లో తాము ప్రిన్సిపాల్‌గా ఉన్న పిఠాపురం మహారాజా కళాశాలలో స్త్రీలకు వీరు ప్రవేశం కల్పించి సహవిద్యకు నాంది ప్రస్తావన చేశారు పడుపువృత్తి నిర్మూలనకు, స్త్రీ పునర్వివాహాలకు ఆనాడు సడిచిన ఉద్యమంలో అగ్రశేణిలో నిలబడి దక్షిణ భారతదేశంలో సాంఘిక సంస్కరణోద్యమానికి పునాదులు వేసిన కందుకూరి వీరేశలింగం పంతులుగారికి చేదోడువాదోడుగా మహోన్నత కృషిచేశారు. అక్టోబరు 27 వ తేదీన వారి వర్ధంతి జరిగిన సందర్భంలో వారి జీవిత సంగ్రహాన్ని దిగువ యిస్తున్నాం.

శ్రీ రఘుపతి వెంకటరత్నంనాయుడుగారు 1862 అక్టోబరు ఒకటవ తేదీ నాడు మచిలీపట్నంలో జన్మించారు. మచిలీపట్నం కృష్ణాజిల్లాకు ప్రధాన కేంద్రం క్రైస్తవ కళాశాల పెందరో మహామహులను ఉత్పన్నమవేసింది నాయుడుగారి తండ్రి తాత మదరాసు ఆర్మీలో ఎని చేశారు సైనికులూ వారి కుటుంబం విశ్వాసానికి, నిజాయితీకి ధైర్య సాహసాలకు పేరొందినది, మహర్షి రాఘవాచారి ఎన్నగంటారు వ్రాసిన బ్రహ్మ సమాజ సాహిత్యాన్ని విరివిగా చదివారు

సనాతనుల దుష్టచర్యలు

ఈ ప్రకటనలో ప్రజాస్వామిక సోషలిస్టసమాజానికి నిర్విరామంగా కృషిచేయాలన్న కృతనిశ్చయాన్ని పునరుద్ఘాటించాలి. వ్యవసాయ ఉత్పత్తుకు చాల ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి భూమికి వ్యవసాయ దారుమభూమందు చేయాలి. ధరలను తగ్గించేటందుకు ఆహార ధాన్యాం ఇతర అవసర వస్తువులలోప్రభుత్వం వాణిజ్యానికి పూనుకోవాలని కూడా కోరవలసి వుంటుంది

విస్తరింపపుతున్న ప్రభుత్వ రంగఅవసరాలకుసరిగాయేటట్లు పరిపాలనావిధానాన్ని శీఘ్రపరచ్చ మేపేజర్లను, సాంకేతిక నిపుణులను పునర్నిర్మించవలసిన అవసరం చాలాగా ఉన్నది అని శ్రీ మాలవీయ అన్నారు.

పెద్దపెద్ద ఎర్మాణాలలో సహకరించేందుకు ప్రజలను ఉత్సాహపరిచేందుకు సత్వరంగా చేయాలనే భావాన్ని" ఈ ప్రకటన కలిగించాలి

సంస్థలో 'అతివాదులు' 'మితవాదులు' వుండటాన్ని చిల్కరించుకోనేవారితో తాను అంగీకరించనని శ్రీ మాలవీయ అన్నారు ఈ సంస్థ పుట్టినప్పటినుండి విభిన్నదృక్పథాలు కలవారు వుంటూ వచ్చారు. ఇది వివిధాభిప్రాయాల సమ్మేళనం. పండిత మదన మోహనమాలవ్యా, పంతక్ మోతీలాల్‌నెహ్రూ గారలు గూడా భిన్నాభిప్రాయాలను కలిగి వుండేవారు అంటే వారితో వాదుగాని వారి అనుయాయులుగాని, తగాదాలు పెట్టుకొని విడిపోయారఎకాదు అటు తరువాత ఆయన మంచూరియా కూడా (జవహర్లాల్ నెహ్రూ) తన తండ్రితో భేదించారు సహజంగానే చాలమంది కమాయిని ఎక్కం కూడా కాచారు దానివలన కూడా పార్టీలో విచ్ఛిత్తిస్పర్థంలేదు.

కాబట్టి పార్టీలో అతివాద, మితవాద వైఖరులు వుండటాన్ని ఆమోదించాలి. సహించాలి, పార్టీ ప్రజాస్వామిక ప్రాతిపదికపై వుండాలంటే ఇది తప్పదు అని శ్రీ మాలవీయా అన్నారు.

బీహార్‌కు చెందిన శ్రీ డి. యం. యాదవ్ ప్రసంగించుతూ, ఇంతవరకు దేశంలో బాలబంధుపైన ప్రభుత్వ రంగాన్ని ఏర్పరచడం సాధ్యం కాకపోవడం విచారకరమని అన్నారు, ఆర్థిక రంగంలో పెద్ద మార్పులు జరిగేందుకు వ్యవస్థలు మారాలని ఆయన మన్నాడారు కాని, సహకార సంఘాలు ఇంకా పాత పద్ధతినే పట్టుకొన్నాయి అన్నారు

భువనేశ్వర్‌లో మహాసభ జరిగేలోగా అభిప్రాయాలను తెలుసుకోనేందుకు ఈ ప్రకటనను ప్రదేశ్, జిల్లా కాంగ్రెస్ కమిటీలకు పంపవలసినదిగా శ్రీ యాదవ్ సూచించారు

ప్రభుత్వం విస్తరిస్తున్న అనేక ఎత్తుకాలు ప్రయోగనీయంగా వున్నాయికాని పరిపాలనలోని అసమర్థత, అసమర్థత కారణంగా ఎదికి మారిపోతున్నాయని శ్రీ భగవన్‌రావు ఆజాద్ అన్నారు. ఏదేవాలయ పైళ్లో మూత్రపే

జంటనగరాల్లో హర్తాల్ —నేడి

హైదరాబాద్, నవంబరు 4

హైదరాబాద్-సికింద్రాబాద్ జంటనగరాలలో నవంబరు 5 వ తేదీన బంగారం, వెండి వర్తకుల హర్తాల్ జరపాలని నిశ్చయించారు

అమ్మకంఎన్ను, అక్రాయిమ్ మొదలయిన పన్నుల విధింపుకు తమ నిరసన తెలియజేసేటందుకు, బంగారం కంట్రోలు పుత్తడులకు తమ అసమ్మతి తెలియజేసేటందుకు ఇతర వ్యాపార వర్గాలవారు కూడా హర్తాల్‌లో పాల్గొన నిశ్చయించారు (సి. వి.)

బేతర్ కాలువ పరిశీలనకు పాక్ సమ్మతి

న్యూఢిల్లీ, నవంబరు 3

పూంచ్ జిల్లాలో కేంద్రానికి నీరు వచ్చే బేతర్ కాలువను యుద్ధ నిమిత్తంగేక కావలభారత బృందం ఒకటి పరిశీలించడానికి పాకిస్తాన్ ప్రభుత్వం ఆ గీకరించింది.

భారత కమిషనర్ చెసిన సూచనపై సింధు జలాల ఒప్పందంక్రింద దీనికి పాకిస్తాన్ కమిషనర్ అంగీకరించారు అయితే, ఆ అవకాశం ఎప్పుడు కల్గించేది చెప్పలేదు అందుకవసరమైన ఏర్పాట్లు చేయడానికి కొంత కాలం ఎదురుతుందని మాత్రం చెప్పారు.

పక్షిశోధనకు దిగువభాగం పరిశీలన అనుసరన్న ప్రకారం జరగాలని మాత్రం పాకిస్తాన్ ప్రతినిధి తెలియజేశారు, ఆ పరిశీలన నవంబరు 5 న ప్రారంభం అయి, 11 తో ముగుస్తుంది

పూంచ్ కేంద్రానికి నీరు తెచ్చే బేతర్ కాలువను వెంటనే మెరుగు పరచవలసిన దృష్ట్యా పక్షిశోధన పరిశీలనను వాయిదా వేయవచ్చునని భారత ప్రతినిధి చూచించారు

పూంచ్‌ఎగర్ స్టేషన్‌కు 100 కిలోమీటర్ల దూరంగల రెండు డీసెల్ పీట్లు నిర్మిస్తున్న దృష్ట్యా అనతి కాలంలో ఆ కేంద్రం పనిచేయవచ్చునని తెలుస్తున్నది.

కటక్ జిల్లాలో కలరా

భువనేశ్వర్ నవంబరు 2

కటక్ జిల్లాలోని సింగ్‌పూర్ పంచాయతీలో గత నాలు రోజుల్లోను కలరావల్ల 40 మంది చనిపోయారని అధికారులు ప్రకటించారు.

ఇరాక్‌లో రైల్వేల జాతీయకరణ

బాగ్దాద్, నవంబరు 2

ఇరాక్‌లోని రైల్వే కంపెనీలను విమాన కంపెనీలను జాతీయం చేయడానికి ప్రభుత్వం ఉద్దేశించిందని, ఇరాక్ అధ్యక్షుడు ఆరిఫ్ నేడొక ప్రకటన చేశారు

ఇరాక్, సిరియా దేశాలమధ్య ఆర్థిక సమ్మేళనం గురించి సంప్రతింపులు జరిపేందుకు వచ్చిన సిరియా ప్రతినిధులు ఇరాక్ ప్రతినిధుల సమావేశంలో ఈయన ఈ ప్రకటన చేశారు.

బెంగాల్‌లో 6 గురు కమ్యూనిస్టు డిటెన్యూల విడుదల

కలకత్తా, నవంబరు 2

భారత రక్షణ చట్టంక్రింద అరెస్టు చేయబడ్డ ఆరుగురు కమ్యూనిస్టు డిటెన్యూలు వ్యాధిగ్రస్థులయినందున ఎట్టిపుబెంగాల్ ప్రభుత్వం నిన్న విడుదల చేసింది

వీరిలో కానసన్యుల్లు శ్రీ గోపాల్‌బోస్, ముగ్గురు మహిళలు ఉన్నారు.

నెహ్రూతో అల్లురాయ్‌శాస్త్రి భేటి

వైజాగ్, నవంబరు 3

రాష్ట్ర కాంగ్రెసు సంస్థ వ్యవహారాల గురించి ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ అల్లురాయ్‌శాస్త్రి ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూతో కూడా చర్చించారు

రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎ పి. జైన్, కాంగ్రెసు అధ్యక్షుడు సంజీవయ్యకు వ్రాసినలేఖ నకలును శ్రీ శాస్త్రి నెహ్రూకు అందచేశారు

రాష్ట్రంలో సంస్థ ఎన్నికలను వాయిదా వేయడం దాగుంటుందని శ్రీ జైన్ లేఖలో వ్రాశారు

వినోదయాత్రా విమానం కూలి 4 గురు మరణం

బెంగుళూరు, నవంబరు 3

విహారం కోసం విమానంలో బయలుదేరిన ముగ్గురు ప్రయాణీకులు, విమానాన్ని నడుపుతున్న పైలట్ కూడా, మైసూరు సమీపంలో 'తపందవల్లి' వద్ద ఆ విమానం కూలిపోవటం వల్ల మరణించారు

ఆ విమానం ప్రభుత్వ విమాన దోదకపాశాలకు చెందినదని తెలుస్తున్నది

విమాన దోదకుని పేరు కెప్టన్ రాధాకృష్ణన్ ఆ ప్రయాణీకులు మైసూరుకుచెందినవారనీ, వారి పేర్లు శ్రీయుతులు ఉస్మాన్, కైలాస్‌బేగ్, ఉమర్ అని తరువాత తెలిసింది

మంగుళూరు దగ్గరలో జీడిపప్పు ఫ్యాక్టరీ కార్మిక మహిళల సమ్మె

మంగుళూరు, నవంబరు 2

మంగుళూరు ఎమిపానగిల కొండివద్ద నున్న జీడిప్పు ఫ్యాక్టరీలో పని చేసే 850 మంది మహిళా కార్మికులు బోనస్ కోసం గత మంగళవారం నుండి సమ్మె ప్రారంభించారు

1962 సంవత్సరానికి తమ జీతంలో 12½ శాతం బోనస్‌గా యివ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు

గత నాల్గుయేండ్ల క్రితం మేనేజిమెంటుకు, కార్మికులకు మధ్య ఒక ఒప్పందం కుదిరినదనీ, అది 1961 లో రద్దయిపోయిందనీ అప్పటి నుండీ మేనేజిమెంటు సహాయ నిరాకరణ వైఖరి ఎరితంగా ఎటువంటి ఒప్పందమూ తుదకు చేదనీ దక్షిణ కెనరా ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ ఎ కాంతారామ్ పాయ్ అన్నారు.

'రాజ్యాంగంలోని 370 వ నిబంధన తాత్కాలికమైనదే'

ఈ విషయమై తన ప్రకటనపట్ల అభ్యంతరానికి సాదిక్ ఆశ్చర్యం

శ్రీనగర్, నవంబరు 3

రాజ్యాంగంలో 370 వ నిబంధన తాత్కాలికమైనదేనని అనుటవల్ల ఆనిబంధనకు తప్పుడు భాష్యాలు చెప్పడానికి తాను వ్యతిరేకినని, ఈ నిబంధనపట్ల హేతువాద వాస్తవిక వైఖరి ఏవలంబించాలని కాశ్మీర్ జాతీయ మహాసభ ఉపాధ్యక్షుడు శ్రీ జి యం సాదిక్ నేడిక్కడ చెప్పారు.

ఈ నిబంధన పట్ల వాస్తవిక హేతువాద వైఖరినవలంబించాలని, కాశ్మీర్‌లో కాంగ్రెసు సిద్ధాంతాన్ని విస్తరింప చేయాలని ఇటీవల తాను ఢిల్లీలో చేసిన ప్రకటనలపై కాశ్మీర్ మాజీ ప్రధాని శ్రీ బక్షీ గులాం మహమ్మద్ ఆక్షేపించినందుకు శ్రీ సాదిక్ ఆశ్చర్యం ప్రకటిస్తూ, పై సమస్యల పట్ల ఆయన తన దృక్పథాన్ని వివరించారు

శ్రీ సాదిక్ చేసిన ప్రకటనను కాశ్మీర్ జాతీయ మహాసభకు అర్థంతరంగా తోచినట్లయితే శ్రీ సాదిక్‌పై క్రమశిక్షణ చర్య తీసుకొనబడుతుందని శ్రీ బక్షీ చెప్పిన విషయం పాఠకులకు విదితమే.

శ్రీ బక్షీ ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ, శ్రీ సాదిక్, తన అభిప్రాయాలు జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాన్ని మిగతా దేశంతో సమ్మిళితంచేయాలనే జాతీయ మహాసభ విధానానికి అనుగుణంగానే ఉన్నాయని శ్రీ సాదిక్ పేర్కొన్నారు.

బందీలుగా వుండవలసివస్తే మంచి ఎదాశాకలను రూపొందించి పరిపాలనమీదని ఆయన అన్నారు సోషలిస్టు విధానాలలో నమ్మకంవున్న ఉద్యోగస్తుల బృందాన్ని ఏర్పర్చుకొనవలసిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు

భూమిపై గరిష్ఠపరిమితిని ఏర్పరచేటందుకు వున్న ప్రతిపాదనలు ఎందుకింకా పూర్తిగా అమలుజరగడం లేదని ప్రజ అడుగుతున్నారు అని శ్రీ ఆజాద్ అన్నారు

శ్రీ గోవిందసాహే (యు పి) మాట్లాడుతూ, భారతదేశంలో సోషలిజం విజయిస్తుంది లేదని తెలుసుకోనేటందుకు సాంఘిక విలువలు మారుతున్నది లేదని తెలుసుకోవడం ఒక మార్గమని అన్నారు.

సోషలిజానికి జరిగే మార్పుకు సుగమం చేయడానికి అర్థికంగానే గాక, రాజకీయ, విద్యా రంగాలలో కూడా మార్పులు రావాలని ఆయన అన్నారు

సహకారం క్రమ గౌరవం, వ్రతు త్పత్తులపట్ల శ్రద్ధనుపు చిన్నఎల్లలకు బళ్లలో భోజనంచేసుకుంటూ రావలి

ప్రజలకు వాగ్దానాలు ఎక్కువగా చేయవద్దని ఒకిస్తాను చెందిన శ్రీ బహా ఎట్నాయక్ అన్నారు.

ఆర్థిక అసమానత్వాలను తగ్గించవలసిన అవసరాన్ని గురించి శ్రీ క్యాంబంధన్ మిశ్రా (బీహార్) నొక్కిచెప్పారు.

శాంతిసంఘ అధ్యక్షుడుగా శ్రీ దివాన్ చమన్‌లాల్

ప్రధాన కార్యదర్శులుగా శ్రీ సి. మాలవీయ శ్రీ చిత్తబిశ్వాస్‌ల ఎన్నిక

అమృతసర్, నవంబరు 3

అఖిలభారత శాంతిసంఘ అధ్యక్షుడుగా శ్రీ దివాన్ చమన్‌లాల్ (పార్లమెంటు సభ్యులు) ఎన్నికయ్యారు ప్రతిసంవత్సరం అధ్యక్ష ఎన్నిక జరపాలని శాంతిసంఘం తీర్మానించింది. శ్రీ చతుర్ నారాయణ్ మాలవీయ, శ్రీ చిత్తబిశ్వాస్ ఉభయులు ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికయ్యారు

చైనాకు సోవియట్ అపారసహాయం

సోవియట్ పత్రికల వ్యాఖ్యా

మాస్కో, నవంబరు 4

సోవియట్-చైనా దేశాల మధ్య ఆర్థిక సంబంధాలు నానాటికీ క్షీణిస్తున్నవనేటందుకు కార్యాలుగా సోవియట్ పత్రికలలో అనేక వ్యాసాలు ప్రచురింపబడుతున్నవి

ప్రపంచ చరిత్రలో మరే దేశంగాని యితర దేశాని కిచ్చిపుంచనంత సాంకేతిక సహాయాన్ని సోవియట్ యూనియన్ చైనాకు చేసిందని మాస్కోఎస్కియా ప్రావదా అనే పత్రిక వ్రాసింది. ఆ పత్రిక తుఇక్రిందిసమాచారంగూడా తెలిపింది.

సోవియట్ యూనియన్, చైనాకు ఏడువందల ఎనభై కోట్ల డాలర్లవిలువైన ఆర్థికసాంకేతిక సహాయాన్నిచ్చింది.

1400 లకు పెద్ద పరిశ్రమలను, ఆ దేశాని కిచ్చింది కాక్షు సాంకేతిక విషయాలకు సంబంధించిన సమాచారంఫున్న మరో 8 వేల పత్రాలను కూడా అందజేసింది

8 వేలమంది చైనా యింజనీర్లు సోవియట్ యూనియన్‌లో శిక్షణపొందారు. 18 వేల చైనా యువతీయువకులు సోవియట్ ఉన్నత పాఠశాలల్లో విద్యాభ్యాసం చేశారు.

ఎదేండ్ల క్రితమే, రష్యా నిర్మించిన బాంగ్ చమన్ రైల్వేను, సమిష్టిగా వున్న పారిశ్రామిక సంస్థలలోని తన పాటాను సైతం సోవియట్ దేశం చైనాకు అప్పగించింది.

మరో వ్యాసం

మరో సోవియట్ పత్రికలో వి గాంటిట్ అనే వ్యాఖ్యాత వ్రాసిన వ్యాసంలో సోవియట్ యూనియన్ చైనాకు మెత్తం 198 పరిశ్రమలు నిర్మించి యిచ్చిందని వ్రాశారు. చైనాదేశంలో ఈ నాడు పుత్పత్తి అవుతున్న తిక్కుల్లో 3 నుండి 5 వంతువరకు సోవియట్‌సహాయం తో నిర్మించిన ఫ్యాక్టరీలో నే జరుగుతున్నదని ఆయన అన్నారు

1955-61 సంవత్సరాల మధ్య కాలంలో 21000 మిలియన్ డాలర్ల విలువైన యంత్రాలను సోవియట్ యూనియన్ చైనాకు ఎగుమతి చేసింది

"చైనాదేశానికి కాత్కాలికంగా ఎదురౌతున్న యిబ్బందులను సోవియట్ గుర్తిస్తోంది. అందుకని, 1960 లో యిచ్చిన రుణాన్ని మరో అయిదు సంవత్సరాల వ్యవధిలో వడ్డీ చెటుండా తిరిగి చెల్లించే అవకాశం కల్పించిందని ఆయన వ్రాశారు.

దక్షిణవియత్నాంలో అధ్యక్షప్రభుత్వ వ్యవస్థ రద్దు

సైగాన్, నవంబరు 3

దక్షిణ వియత్నాం ప్రధానిగా గుయెన్‌గోను త్వరలో నియమించడానికి సైనిక ప్రభుత్వం నిశ్చయించింది. ఆ వర్గాలవారు తెలియజేశారు. ఈ ప్రభుత్వానికి అధ్యక్షుడు అంటూ ఇక ఉండరు

ఆయన వయస్సు 55 సంవత్సరాలు, బౌద్ధ మతస్థుడు మాజీ ఉపాధ్యక్షుడు

గోడిన్ దియం ప్రభుత్వాన్ని కూలద్రోయటంతో అధ్యక్ష ప్రభుత్వ వ్యవస్థను రద్దు చేసేందుకు సైనిక ప్రభుత్వం నిర్ణయించింది

నామికాదళాధిపతి కెప్టన్ హోవాన్ చెవ్ యన్ శుక్రవారం నాడు వంపబడినట్లు ఈ వర్గాలు ధృవీకరించాయి.

గోడిన్ దియం ప్రభుత్వానికి విదేయత ప్రకటించిన నావికా కమాండర్లను అరెస్టు చేశారు

ఇప్పుడీ విజయం పొందిన సైనిక తిరుగుబాటుకు నేనాను అందరిపద్దతికా ఉందనే విషయం స్పష్టమయిందని ఎచ్చి కమ్యూనిస్టు వ్యతిరేకులే దీనికి నాయకత్వం వహిస్తున్నారని దౌత్యవర్గాలవారు వాదు అన్నారు

సైనిక ప్రభుత్వ కేంద్ర సమాచార డైరెక్టర్ జనరల్‌గా నియమింపబడిన బ్రిగేడియర్ జనరల్ ట్రాన్ టుకియు ఎత్రికా విలేకరులతో మాట్లాడుతూ మార్షల్ చట్టంక్రింద సెన్సార్‌షిప్ అమలుజరుగుచుందని అన్నారు.

గోడిన్ దియం మృతదేహానికి అంత్యక్రియలు

గోడిన్‌దియం, ఆయన సోదరుడు గోడిన్ నూం మృత దేహాలకు నేడు అంత్యక్రియలు జరిపినట్టు దక్షిణ వియత్నాం రేడియో ప్రకటించింది

ప్రజాస్వామిక ప్రభుత్వ స్థానోద్దేశంతో కమ్యూనిస్టులు మినహా మిగతా రాజకీయ నాయకులతో సైనిక ప్రభుత్వం మంతనాలు నాగిస్తుందనికూడా ఆ రేడియో తెలియజేసింది

వీయాను తియిత బ్యుక్ 1 వ తేదీన ఖుయిన్ చైర్మన్ శ్రీ ఎస్. పార్యనారాయణ గారిచే ప్రారంభోత్సవం జరపబడింది.

కీలుబొమ్మ ప్రభుత్వం

(1 వ పేజీ తరువాయి)

సంతకం చేసినందుకు ఆయనపై విచారణ జరిపి, గత జూలైలో విడిచిపెట్టాడు. ఇంతకు ముందు నేషనల్ యూనియన్ ఫ్రంటు అనే ఒక పార్టీని స్థాపించాడు.

ట్రూంవాన్‌థి, టూజీ మధ్య నియత్నాం గవర్నరు. ట్రూన్‌వాన్‌దోన్, ఇప్పటివరకు సాయుధదళాల సంయుక్త స్థాధికుడు అధిపతి, థోన్‌ఛాటిన్, మూడవ సైనిక కర్పస్ కమాండరు. తిరుగుబాటు తరువాత సైగాన్‌కు సైనిక గవర్నరు, ట్రాన్‌థుఓమె సైనిక 'మానిన్ యుద్ధశాఖ' అధినేత.

ట్రూన్‌వాన్‌మిన్ ప్రస్తుతం రక్షణమంత్రిత్వశాఖ ప్రధాన కార్యదర్శి.

ప్రధాని మంత్రి అవుతాడని అనుకుంటున్న న్గుయెన్‌న్గోట్‌థో 1954లో మొదట దియం ప్రభుత్వంఏర్పడినప్పటినుండి అధ్యక్షుడు దియం క్రింద పనిచేస్తూవచ్చారు. ఈయన వయస్సు 55 సంవత్సరాలు. 1954 జూలైలో ఆర్థికశాఖ కార్యదర్శిగా నియమింపబడ్డారు. జపాన్‌లోరాయబారిగా కొన్నాళ్ళు పని చేశారు. 1958లో దక్షిణ వియత్నాం మొదటి ఉపాధ్యక్షుడయ్యారు. అటుపైన ఐదు సంవత్సరాల తరువాత, తిరిగి అదే పదవిలో నియమింపబడ్డారు.

ఈ సంవత్సరం ప్రారంభమయిన బౌద్ధ సంక్షోభంలో ఆయన ప్రధాన ప్రభుత్వ ప్రతినిధి.

గత జూలైలో ఆయన బౌద్ధులకు ఒక హెచ్చరిక చేశారు వారి ఆందోళనను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం అన్నిదర్శలు తీసుకుంటుందని హెచ్చరించటం అటుపైన రెండు నెలల తరువాత బౌద్ధసన్యాసుల ఆత్మహత్యల పైనిష్పాక్షికంగా ఖండిస్తూ, ఇవి మానవ జీవితాలను వృథాపర్చడ 'మని, ఇందువలన 'సమస్యలు పరిష్కారం కావని' ఆయన ప్రకటించాడు.

యుద్ధపరిస్థితి

కమ్యూనిస్టులతో జరుగుతున్న పోరాట పరిస్థితిలోహార్పుచేయలేనేటిరాత్రపై గాన్‌లో సైనిక వర్గాలవారు ప్రకటించారు సైగాన్‌లో జరిగిన ప్రభుత్వ మార్పులలో ఏర్పడ్డ గందరగోళాన్ని ఉపయోగించుకోవాలనే ప్రయత్నాలను తిరుగుబాటుదారులైన వియట్‌కాంగ్‌వారు చేయలేదు

రాష్ట్రాలలో పరిస్థితులు ఇంకుక ముందుకో పోలిచూసుకుంటే ప్రశాంతంగా వున్నాయి తిరుగుబాటుదారులతో జరిగే మామూలు చిన్న చిన్న పోరాలకు మించిన సంఘటనలు ఏమీ జరగలేదు.

సైగాన్ పట్టణంలో ఒకైక సైనికదళాలు కావలాలుకాస్తున్నాయి వీధులలోప్రజలుఓటుకు వచ్చి, తిరుగుబాటును ఆమోదించుతూ ప్రదర్శనలు చేస్తూనే వున్నారు. ఏ రకమైన మచనలు జరగలేదు

దియమ్, దిన్‌సూల కళేబరాలు

పదవీచ్యుతుడైన అధ్యక్షుడు న్గోదిన్‌దియమ్ కళేబరము, అతని తమ్ముని కళేబరము శనివారానికి ముందు అస్పత్రిలో వుండగా, వాటినిమాచి సంతోషిండడానికి సైగాన్‌లో నేడు ప్రజలు వందలమంది వచ్చారు.

(ఇంతకుముందే వాటి జననంపూర్తియినట్లు దక్షిణవియత్నాం రేడియో ప్రకటించినట్లు సింగపూర్ నుండి వార్తఅందింది)

నిన్న ఉదయం ఒక చర్చిలో వారిని పట్టుకొన్న తరువాత దియమ్ అతని సోదరుడు, దిన్‌సూలు ఆత్మహత్యలు చెసుకున్నట్లు కొత్త సైనిక ప్రభుత్వం ప్రకటించింది. వారెలాపోయి దాక్కున్నట్లు కొన్నివార్తలు వచ్చాయి

అయితే సమ్మతమైన వర్గాలద్వారా తెలుస్తున్న దానినిబట్టి ఒక సైనికశకటంలో సైగాన్‌కు వారిని తీసుకవస్తున్నట్లుగు. దియంను, మాను కాల్చివేశారట కళేబరాలను చూసినవారు, వాటి తుపాకి, గొంతు పైన గాయాలున్నాయని అంటున్నారు

ఈ రోజు ఈ మృతదేహాలను వుంచిన అస్పత్రిని వైద్యాలు గట్టిగా కావలా కాస్తున్నాయి విదేశీయులను లోపలికి రానివ్వడానికి అస్పత్రి అధికారులు నిరాకరించారు.

వారిని చంపడం తిరుగుబాట నాయకులు ఉత్తరువుపైననే జరిగిందో లేదో స్పష్టం కావడంలేదు వారిని సజీవంగా పట్టుకొని విచారణ జరపడమో, దేశ బహిష్కారం చేయడమో బాగుంటుందని తిరుగుబాటునాయకులు ఉద్దేశించినట్లు చాల మంది విశ్వశించుతున్నారు

దియమ్ మరొక సోదరుడైన న్గోదిన్‌కాన్, హ్యూ పట్టణంలో అతని మేనల్లుళ్లతో బాటు వున్నాడు వారి ఇంటిని సైన్యం కావలా కాస్తున్నది

సైగాన్‌లో దెబ్బతిన్న అధ్యక్ష భవనాన్ని చాలమంది నిలబడి చూస్తున్నారు.

దోఏడీయ, అహాయిత్యాలకు పూనుకో వద్దని ప్రజలకు కొత్త ప్రభుత్వం రేడియోలో

అధికారంలో వున్నవారందరిపై అవినీతి నిరోధక యంత్రాంగం

నియమించాలని ఎ.ఐ.సి.సి. సమావేశంలో నెహ్రూ సూచన

జైపూర్, నవంబరు 3

అధికారంలోవున్న వందిరిపై అవినీతి నిరోధక యంత్రాంగం కాకదానిని ఏర్పాటు చేయవలసిన అవసరం వున్నదని ప్రధాని నెహ్రూ నేడిక్కడ అన్నారు

మంత్రులు, నాయకులతో ఎహా అందరి మీద ఈ యంత్రాంగం వుండాలని ఆయన అన్నారు.

ఎ ఐ సి. సి. సభ్యుల మధ్యేశించి ప్రసంగిస్తూ, అవినితిని సమూలంగా అణచివేయాలనుండి తుడిచివేయకపోతే సోషలిజాన్ని గురించి మాట్లాడేదేమంతా వృథా అని అన్నారు

కాంగ్రెస్‌లో గ్రూపు తగాదాలను గురించి హెచ్చరిస్తూ ఇలా అన్నారు

కాంగ్రెస్‌లో ఉన్నగ్రూపు తగాదాలు, చాలావరకు సిద్ధాంత సమస్యలమీదగాక, వ్యక్తిగత మనుగడ కావటంవల్ల అని పార్టీకి హాని గిల్లిస్తున్నాయి

ఈ సమావేశం ప్రజాస్వామిక సోషలిజం, నిర్మాణ సమస్యలపైనచేసే విపారములను వెంటనే ఆమలు జరపవలసిందని అందరినీ కోరుతున్నాను

అంతిమ నిర్ణయం తీసుకొనేముందు వివిధ ప్రదేశ్ కమిటీలు తమ అభిప్రాయాలను రువ నేశ్వర్ సమావేశానికి ముందుగానే స్పష్టం చేయాలి

కాంగ్రెస్ సంస్థ కరదీపికతో రంగంలోకి వచ్చింది. అదీపికలెలుగుఇప్పుడుకొంచెంతగ్గింది పార్టీ ఏ అభ్యర్థికోసం ఉద్యమించింలో ఆ అభ్యర్థిని ముందుకు తీసుకుపోవటం కోసం పార్టీ శ్రేణులాలుపులందరూ పనిచేయాలి.

కాంగ్రెస్ సంస్థ మరా తగాదాలలో తన శక్తిని దుర్వినియోగ పర్చుకోవటం దేశానికి శ్రేయస్కరంకాదు

ఒక విప్లవకర పథకంలో ముందుకువచ్చిన మద్రాస్ మాజీ ముఖ్యమంత్రి కామరాజ్‌నుడు నే నభినందిస్తున్నాను ఆయన పేరు భారతజాతి చరిత్రలో చిరస్మరణీయంగా ఉండిపోతుంది

నారే, సీడన్ ఎద్దుమునకు ఇప్పుడ అవినీతిని నిరోధించడానికి ఉపయోగించితే మంచిదే గాని అది పార్శ్వం అయ్యేటట్లు కల్పించటం లేదు ఏమయినా అవినీతి రూపుమాపకతప్పదు

మారిన ప్రపంచంలో శాస్త్ర, సాంకేతిక విజ్ఞానంతీసుకువచ్చిన మార్పులనుభారత ప్రజలు ఇంకా అర్థం చేసుకోలేకపోయినట్లున్నారు.

కాంగ్రెస్‌లో అతివాదులు, మితవాదులున్నారని ప్రజలు తరచు అనుకొనటం నిజం కాదు. కాంగ్రెస్‌లో అభిప్రాయభేదాలున్నాయి, అది గ్రూపులక్రింద లెక్కకురాదు

కాంగ్రెసువాదులు పాతకాలపు పోరాటలో ఆలోచించటం అనేది అసలు అత్యంత ప్రమాదకరమయిన విషయం

విప్లవకారులు మనుకునే, కమ్యూనిస్టులు కూడా కొన్ని దశాబ్దాక్రితం తత్వశాస్త్రాన్నే ఎట్టుకు ప్రేలాడుతున్నారు.

మార్క్సు చెప్పిన అర్థం, అంతరార్థం ఇప్పుడు మారింది కాని కమ్యూనిస్టులు ఇది అంగీకరించటం లేదు

కాంగ్రెసు ఏఆయయ కోసం నిలబడిందో మనం విస్మరించరాదు

ఎన్నికలలో గెలవటమే కాంగ్రెసు అభివృద్ధికి గుర్తుగా కొంతమంది భావిస్తున్నారు అదే మన ఆశయం అయితే సంస్థ నాశనం తప్పదు

గ్రూపు తగాదాలను గురించి ప్రస్తావించి యిలా అన్నారు

కాంగ్రెస్‌గ్రూపుతగాదాలు సిద్ధాంత సంబంధ మాన్నవిందని వ్యక్తి గత ప్రతికారాలకు పూనుకొని దేశాన్ని విపిడియవద్దని కూడా అన్నారు.

పదాంనూ బిడ్డలు

పైగాన్‌లోవున్న మద్దతు బిడ్డలు జేమంగా హోంగా వున్నారన్న సందేశాన్ని అమెరికా విదేశాంగశాఖ నేడు మదామ్ గోదిన్‌హాకు అందజేశారు. ఆమె కోరినట్లయితే వారిని రోంకు ఎంపించే ఏర్పాటులు చేయనున్నట్లు అమెకు తెలియజేశారు

బౌద్ధులపై జరుగుతున్న అత్యాచారాలను గురించి తెలుసుకోటానికి వచ్చిన బ్రాస ఎరిలక బృందం నేడు విమాన

గోడకూలిదాలిక మృతి

శ్రీకాకుళం జిల్లాలో ఇటీవల భారీ వర్షాల కన్నరాజాం గ్రామంలో ఒక ఇంటిపై పడుకున్న ఇద్దు పిల్లలపై గోడ పడగా 11 సంవత్సరాల బాలిక చనిపోయింది మిగతా పిల్లలకు గాయములు తగిలినవి

ప్రకటన

గుంటూరు తాలూకా మూతక్కి గ్రామ కాపులప్పటు పిన్ అంగ్రి అళ్ళ సుబ్బారెడ్డి గ్రామము, జిల్లాలోనికి అమ్మబడుచున్నది. ఎతి ఎమితము లేక నెల రోజులకుపుంచి యింటికి రాకుండా తిరుగుచున్నాడు యిదివరకు మా తెలుసుకొనిన బాటిలు చెప్పు ఇప్పుడు లోగడ తాంబరాలు ప్రో బాట్లు వ్రాసినట్లు తెలియచున్నది అట్టివి మా ఆస్థియు, మామీద చెల్లనేరవు.

అళ్ళ రామిరెడ్డి గ్రాలు

ఏజెంట్లు కావలెను

ఆదర్శ పెన్ ఇంకు కొనుగ ప్రతిచోట పేజెంట్లు కావలెను జీతము రు 100/- పరకు ఎంపిక అవకాశము - ఖరీదు సిసురిరించి తమకు ఇవ్వబడును

ADARSH CHEMICAL WORKS
P B 87 (VAV) JULLUNDUR CITY

హెచ్చరిక

కిర్లోస్కర్ ఇంజను ఎక్కువ ప్రజాదరణ పొందుటవలన గిరాకీ హెచ్చుగనున్నది. రైతులు వారి సొంత బాధ్యతమీద ముందుగా అడ్డిల్లు తయారవనినదిగా కోరుచున్నారు

మోసపు బుద్ధిగల వర్తకులు నకిలీ ఇంజన్లను మంచి ఇంజన్లుగా చలామణి చేయుచున్నారు అట్టి మోసములపాలుగాకుండా యుండుటకు రైతులు కిర్లోస్కర్ యింజన్లను రిజిస్టర్ డీలర్లవద్దనే కొనవలసినదిగా హెచ్చరిస్తున్నాము

తెలంగాణాకు - సోల్ డిస్ట్రిబ్యూటర్లు,
గుంటి అండ్ కంపెనీ ప్రై. లి.,
నిజాంబాదు



గుండె జలుబును పోగొట్టుకోండి ఇదుగో

అమృతాంజనము

తమనం కల్గించే పది రకాల ఔషధాలు చేరిన మందు కాబట్టి అమృతాంజన్ అమోఘమైన శీఘ్ర నివారిణి అతి కొంచెము చాలు కాబట్టి ఒక్క సీసా నెలల తరబడి వస్తుంది మీకు 70 పిల్లు మీద ప్రయోగించిన సమ్మకమైన మంచి మందు. అమృతాంజన్ కండల నొప్పులకు, చెవికు, తలనొప్పి, ఇతరనొప్పులు, జలుబు మరియు బాధలకు కూడా అమోఘమైనది. వాతావరణంలో మార్పు సంసార తాపత్రయాలు నొప్పులు, జలుబులు ఇతర బాధలు కలిగిస్తాయి. అవసరానికి అందుబాటుగా అమృతాంజన్ సీసా ఒకటి ఇంట్లో ఉంచండి.

అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు

అమృతాంజన్ క్రొత్తగా అట్ట పెట్టెలో వస్తుంది సీసా 'అలు' కాపాడి నీలు చేయబడి ఉంటుంది

అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు బొంబాయి కలకత్తా ఢిల్లీ

P01/AM-200a

గుంటూరు జిల్లాలో వరదల నష్టం

పంటలకు, ఇండ్లకు తీవ్రమైనదెబ్బ: జిల్లాకలెక్టర్ చే వరదప్రాంత పర్యటన

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, నవంబరు 4

ఇటీవల కురిసిన భారీ వర్షాల మూలంగా గుంటూరు జిల్లాలో చాలా ప్రాంతాలు బాగా దెబ్బతిన్నాయి. ముసుగు సౌకర్యాలు లేక ఇండ్లు మునిగిపోయాయి ఏటుగ్రాసానికి కూడా ఇబ్బంది కలిగింది.

అక్టోబరు నెల 29, 30 31 తేదీలలో గుంటూరు జిల్లా కన్వీనర్ శ్రీ వి శ్రీనివాసా చారిగారి వెంట జిల్లాలో పర్యటించి పంపిన 'విశాలాంధ్ర' విలేకరి యీ దిగువ వివరాలు తెలియజేస్తున్నారు

బాపట్ల, రేపల్లె తెనాలి తాలూకాలలో వివరీత వర్షాలవల్ల ఎండుకు, యిండ్లకు, ఎకువులకు ఎక్కువ నష్టానికి, రహదార్లకు చాలా నష్టం కలిగింది పత్రికలలో వచ్చిన వార్తలవల్ల నష్టం చాలా తక్కువ అంచనాలో కూడుకుని ఉన్నదని వార్తాక ప్రజలు, అన్ని గ్రామాలోను మాకు తెలియ జేశారు.

బాపట్ల తాలూకా

బాపట్ల తాలూకాలో ఎనభై వేల యెకరాల పరిసంట దెబ్బతిన్నదని అధికార వర్గాలు తెలియ జెప్తుండగా, అలా యిదివై వేల ఎకరాలు పైగా దెబ్బతిన్నదని ఎంచాయతీ ఎమితి అధ్యక్షులు, కాసన సత్యులు, ప్రజా ప్రతినిధులూ తెలియ జేశారు బాపట్ల, చినగంజాం ప్రాంతంలో ఎక్కువ నష్టం కల్గుటంవల్ల యిక్కడ యాభై వేల యెకరాలకు దెబ్బతిన్నదని బాపట్లు ప్రాంతంలో మిగిలిన మన్పై వేల యెకరాలు నష్టపడి వుంటుందనీ అధికార్ల అంచనా ఈ తీరప్రాంతాలలో వరిపొలాలపైని సుమారు నిలు వెత్తు నీరు ప్రవహించినట్లు చెప్పారు వీరునెమ్మదిగా తీయచుండడంవల్ల కూడా నష్టం అధికం కాగలదని అంటున్నారు

ఈ తాలూకాలో అధిక నష్టానికి గురైన గ్రామాలు యివి: (1) మూలపాలెం (2) చెరువు (3) కంకటపాలెం (4) పుడికొండ వారిపాలెం (5) తుంకలమర్రు (6) కారిచేడు (7) స్వర్ణ (8) సంతరావూరు (9) కొడవళి వారిపాలెం (10) చీరాల (11) పేరాలు (12) కొడవకుదురు (13) వడ (14) జిల్లేళ్ళమూడి (15) చినగంజాం (16) పెదగంజాం (17) తూనేరు (18) ఒంగ్రుపారిపాలెం (19) నంతూరు (20) వల్లభాపురం (21) చింతలపూడి (22) మాచవరం (23) పుదికుదురు (24) వేటపాలెం (25) కుంచెడు గ్రామాలు.

మిర్చి పంట యీ తాలూకాలో ఎన్నెండు వేల యెకరాలు దెబ్బతిన్నట్లు అధికార్లు అంచనా ఇరవై వేల ఎకరాలవరకు మిర్చి దెబ్బతిన్నదని అనధికారులు అంచనా.

బొప్పూరు సమీపంలో నున్న మానవరం, మునిపెడుపు ప్రాంతాలల్లో మూడు వందల ఎకరాల తమలపాకుల తోటలు దెబ్బ తిన్నాయి. తమలపాకుల తోటలకు ఎకరా ఒకటింటికి సంవత్సరానికి పదివేల రూపాయలవరకు ఆదాయం వస్తుందట.

ఇమిగాక నిమ్మ, నారింజ, బత్తాయితోటలు, అరిటతోటలు కూడా దెబ్బతిన్నాయని తెలుస్తున్నది.

యీ తాలూకాలో వెయ్యి నివాసాలు నష్టపడ్డాయనీ, రెండువేల అయిదువందలమంది నిరాశ్రయులై నవారికి, నేటివరకు బాపట్ల, నిడుబ్రోలు, బొప్పూడు, చీరాల, సంతరావూరు, కేంద్రాలలో నియ్యం సరఫరా చేయబడుతున్నాయనీ జిల్లాకలెక్టరు తెలియజేశారు

కంకటపాలెం సమీపంలోని కొమ్మమూరు కాల్వలో ఒక జట్కావాడి ఆసామి వరద ప్రవాహానికి కొట్టుకొనిపోయి చనిపోయినట్లు తెలియజేయబడింది

పశువులు గణింపతగ్గదికాదని అధికారులు అంచనా

రేపల్లె తాలూకా

రేపల్లె తాలూకాలో వడకొండువేల యెకరాల ఎరిసంట దెబ్బతిన్నదని అధికారులు అంచనా ఎక్కువ నష్టపడ్డ గ్రామాలివి (1) అపేటపాలెం, (2) చూపూడి, (3) నగరం, (4) రాజోలు. (5) బోటుమెరక (6) గంగిడివాలెం (7) అడ్డేఎల్లి, (8) ఆముదాంఎల్లి (9) సింగుపాలెం, (10) కూచినపూడి, (11) ఎమిడిసర్రు గ్రామాలు

రెండు వందల యాభై నివాసాలు కూడా దెబ్బతిన్నాయని అధికారులు అంచనా

తెనాలి తాలూకాలో అయిదువేల ఎకరాల ఎరిసంట దెబ్బతిన్నదని అధికార్లు అంచనా ఇవిగాక రెండువందల ఎకరాల నిమ్మతోటలు, సూట యెకరాల మిర్చి ఎండు, మన్పై ఎకరాల పసుపు ఎండు మన్పై యెకరాల అరటి తోటలు కూడా ఈ తాలూకాలో దెబ్బతిన్నాయని అధికారులు అంచనా. ఈ తాలూకాలో యెక్కువ నష్టానికి గురైన గ్రామాలు పేర్లివి (1) నంగం జాగర్లమూడి, (2) అనంతవరం, (3) కొండేపూడి, (4) రావింపాలెం, (5) తెరపల్లిపాలెం (6) వేటపాలెం, (7) పలిపేడు గ్రామాలు తెనాలి తాలూకాలో హాటయాలై నివాసాలు దెబ్బతిన్నాయని అధికార్లు అంచనా

గుంటూరు తాలూకా

గుంటూరు తాలూకా, మంగళగిరి ప్రాంతంలో ఎదకొండువందల దెబ్బలు ఎకరాలు ఉల్లిఎంట దెబ్బతిన్నదని అధికారులు అంచనా

రహదార్లు బంద్

బాపట్ల తాలూకాలో ఒంగ్రుపారిపాలెం తూనేరు గ్రామాల మధ్య ఎల్లంగా నున్నార్లోను అనామికుకు పైగా మరపు నీటితో వూర్లగా మునిగిపోయినందువల్ల మామూలు రాకపోకలు ఆగిపోయాయి బొప్పూరు - బాపట్ల బస్సులు, లారీలు, బండ్లు మొదలైన వస్తువు తరలించే సీదుగా ఆపివేయబడ్డాయి ఈ బాట తిరిగి అక్టోబరు 30 నుంచీ మామూలుగా సాగుచున్నది

గుంటూరు పొన్నూరు హద్దులలో కూడా పొన్నూరులోనుమీద ఆరు అడుగుల నీరువుండడం వల్ల, అక్టోబరునెల 28 తేదివరకు లారీలు మొదలయినవి నడవలేదు

గుంటూరు-చిలకలూరిపేట మార్గంలో పక్క పంతెన పడిపోయి వుండిన బస్సులు వగయిరా ఎరసరావుపేటమీదుగ మళ్లించబడ్డాయి

అల్లాగే గుంటూరు తెనాలి మార్గంలో కూడా రోడ్లు నీటిలో మునిగిపోయినందున రాకపోకలు మార్చబడ్డాయి.

కారణాలు

కేసుం అధిక వర్షాల వలన కలిగే నష్టానికంటె, వర్షపు నీరు పోయే మార్గాలు వరిస్థితి లేకపోయినందువల్ల నీరు నిలవవుండిపోవడంవల్ల యెక్కువ నష్టం కలిగినది. ఇందుకు రెండు కారణాలు జిల్లాలోనున్న మురుగునీటి కాల్వలు మంచి స్థితిలో లేకపోవడం మొదటి కారణం. కాల్వ గట్లకు, చెంపుకుల గుండ్లు పడడం రెండవ కారణం

బాపట్ల తాలూకాలో నున్న తుంగభద్ర, నల్లమడ, పాల్లే, రొంపేరు మురుగుకాల్వలున్ను, భట్టిప్రోలు, నగరం (దక్షిణం) మురుగు కాల్వలున్ను జిల్లాలోనున్న ఇతర మురుగు కాల్వలున్ను, చాలా కాలంనుంచీ సరైన మరమత్తు చేయకుండా వుంటున్నాయి ఈ విషయమై జిల్లాలోని రైతులు అనేక సంవత్సరాలనుంచీ నిరంతరం ఆందోళన చేస్తూన్నప్పటికీ ప్రయోజనం లేకపోతూన్నది. ప్రతి సంవత్సరం జిల్లాలో, యింబమిరిడుగా, యీ ప్రాంతాలలోని రైతాంగానికి యిటువంటి నష్టం కొద్దిగానో, గొప్పగానో కలుగుతూనే వున్నది ఈ విషయం అధికార్లకూ తెలుసు, ఎక్కువ నష్టం కల్గినవుడు రైతులకు యెటువంటి సహాయం అందివ్వడం తప్ప. యీ సమస్యకు శాశ్వత పరిష్కార మార్గం మాత్రం ప్రభుత్వం చేపట్టడంలేదని అన్ని గ్రామాలలోని ప్రజలూ ఒకే విధంగా మోషించారు శాశ్వత పరిష్కారం జరిగేవరకు ఇటినష్టాలు ప్రతీసంవత్సరం తప్పవని వారి అభిప్రాయం

వరదనీటి నష్టాలను తెలుసుకోడానికిగాను అక్టోబరునెల 30 వ తేదీ ఉదయం 11 గంటలకు చీరాలలో జిల్లాకలెక్టరు అధ్యక్షతను, అధికార్ల, అనధికార్లసభ జరిగింది. యీ సభకు జిల్లాలోని ప్రధాన అధికార్లు, ప్రజాప్రతినిధులు, శాసనసభ్యులు హాజరైనారు ఆ సభలో ప్రసంగించిన శాసనసభ్యులు, యితర అధికారి సభ్యులూకూడా కలిగిన నష్టాలను వివరించడం, ప్రభుత్వం తీసుకోవలసిన తక్షణ సహాయచర్యలను సూచించడంతోబాటు, రెండు విషయాలను ముఖ్యంగా నొక్కి వక్కాణించారు, మొదటిది: జిల్లాలోని మురుగు కాల్వల సక్రమనిర్వహణకు సమగ్ర పథకం అమలుజరపడం: రెండవది, నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీటివల్ల, గుంటూరు జిల్లాలోనాగమ్యే భూములవల్ల ఆదనంగా రాగల మురుగునీటి సమస్యనుకూడా దృష్టిలో మంచుకొని, జిల్లాలోని మురుగునీటి పారుదల సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం

పసుమారు శాసనసభ్యులు శ్రీ యస్. వెంకటస్వామి, తెనాలిశాసనసభ్యులు శ్రీ నన్నపనేని వెంకట్రావు, జిల్లా వ్యవసాయదార్ల సంఘ ఉపాధ్యక్షులు శ్రీ కె యస్. కృష్ణమూర్తిగార్లు ప్రసంగించి, తక్షణదానికు మెమొరాండాలుకూడా సమర్పించారు శ్రీమతి పాంబయ్య, శ్రీమతి నాగయ్య బాపట్లసమితి అధ్యక్షులు శ్రీ ముప్పిడి, వెంకటేశ్వర్లు, ఉపేంద్రగుప్తాగార్లుకూడా ప్రసంగించారు.

కలెక్టరు వీరి ప్రసంగాలను సావధానంగా విని, తాను చేయగలిగినదంతా చేస్తానని హామీ యిచ్చారు అనంతరం, ప్రత్యేకంగా అధికార్ల సహవాసం జరుపుకొన్నాడు.

తర్వాత జిల్లా కలెక్టరు యూదిగువ తక్షణ చర్యలు గైకొనవలసినట్లు తెలియ జేశారు

కొమ్మమూరు కాల్వకు అనేకచోట్ల ఎడిన గండ్లను తక్షణం మూయించడం గుంటూరు తాలూకాలోని అక్కచేవత తాడికొండలోను చెరుపుకు, ఒంగోలు తాలూకాలోని చీమకుర్తి చెరువుకు సర్వారావుపేట తాలూకాలోని కట్టా వారి చెరువుకు ఎడిన గండ్లను మూయించడం

ఎకువులకు, మనుషులకు అంటువ్యాధులు రాకుండా ఆరోగ్య, వారిక్షేమ రక్షక చర్యలు, మంచినీటి బావులో మందులు కలిపడం టీకాలు మొదలైనవి వేయించడం, రహదారులు మరమత్తులకు యాభై వెయిరూపాయలు కేటాయించబడ్డాయి ఈ మొత్తం పాండు ఎకరా మరమత్తులకు యాభై వెయిరూపాయలు అవసరమని కూడా ఆ గుర్తెరుగుట్లు తెలియజేశారు

భూమిత్తుల విషయంలోను నష్టపడిన కూలీలకు మిత్తు పాపిచేయడంలోను, అధిక ఎస్సులు, ప్రభుత్వ అప్పులు వసూలుచేయడంలోను రైతులకు తగు సహాయం చేయవలసిందిగా ఆయన ప్రభుత్వానికి సూచించవలసినని తెలియచేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో ఎంత తొందరిస్తు ఎలాంటి విషయమైన తన్నవేశ్యాలను చేయుటకు ప్రభుత్వ సాయం అర్థించవలసి వుంటుందన్నారు. అప్పులు వసూలు చేయడంలోను విస్తాలు ఎంతో విషయంలోను తగుస్థిర్తి తీసుకోవలసి వున్నదని యెప్పుడు ఎరిగిన జిల్లా నిమిత్తం వదకొండు లక్షల రూపాయలున్నూ, రెండవ ఎంటకు తాత్కాలిక ఖర్చులకు నిమిత్తం రెండులక్షల యిరవై వేలరూపాయలున్నూ ప్రభుత్వాన్ని కోరతామని తెలియజేశారు రెండవవంటకు సంబై వేల యెకరాలకు నీరు యివ్వబడుతుందనీ నష్టపడిన ప్రాంతాల దృష్ట్యా యీ రెండవ పంట భూములు నిర్లక్ష్యం చేయబడతాయనీ, యీ నిర్ణయం నవంబరు 26 వ తేదీన జరుగగలదనీ కలెక్టరు తెలియజేశారు

మిర్చి పంట నష్టపడిన రైతులకు యెకరం ఒకటింటికి యిరవై రూపాయలు సాయం చేయబడునీ, ఆ మొత్తం యెనుపుల నిమిత్తం రెండు లక్షల రూపాయలు యిస్తిందనీ ప్రభుత్వాన్ని కోరగల మన్నారు,

బిలాలో ఎనుదు సంవత్సరం ముప్పై వేల యెకరాలకు భూమిశిస్తు మదరా యివ్వబడిందనిన్నీ, యీ సంవత్సరం యాభై వేల యెకరాల వరకు శిస్తు మదరా యివ్వవలసి రావచ్చునని అన్నారు నిండు సంవత్సరం పన్నిన వరద నీటి పట్టుమీద, యీ సంవత్సరం రెండుమిగుల వరకు నీటి పట్టు పెరిగడంవల్ల, నష్టం నిండుకరంగే యెక్కువుండడం, పంట రాలిక తక్కువుండడం సంభవిస్తున్నారు

కొప్పుమ్మారు, అప్పాపురం కాల్వలకు అనేకచోట్ల ఎడ్ల గండ్లను మూయించుటకు, మరమత్తు చేయించుటకు, రెండు మూడు లక్షల రూపాయలు ఖర్చుకాగల దన్నారు.

శాశ్వత మార్పులు

తుంగభద్ర, యాజలి, రొంపేరు, కొల్లిమెల్ల, భట్టిప్రోలు, నగరం దక్షిణం మురుగు కాల్వలకు మరియొక సరారి కాల్వను సముద్రానికి త్రవ్వి కలపాలన్నారు పేటబాలెం కాల్వను కుందేరు వద్దనుండి సరారి సముద్రంవరకు పొడిగించాలన్నారు మురుగుకాల్వ ప్రదేశాలలో వ్యవసాయం చేయడాన్ని నివారించాలన్నారు మురుగు కాల్వలను లోతు చేయడం అరియైన రీతి చేయే మార్గాలను నిర్మించడం జరగాలన్నారు.

నష్టపడిన యిండ్లవారికి మామూలుప్రకారం ప్రభుత్వం కొంత సాయం చేస్తుందన్నారు మునిగిపోయిన జట్కావాండి ఆసామికి కొంత ధనం ఏరిసంస్థ్రిందు అతని కుటుంబానికి అందజేసే విషయం కూడా ఆలోచించబడగలదన్నారు వరదవల్ల యెవరికి సాధారణ నష్టం జరగలేదనీ, నిరుద్యోగం యేర్పడలేదనీ కూడా తెలియజేశారు

పెనుమాక, ఉండవల్లి ప్రాంతంలో పంటలకు దెబ్బ

తాడేపల్లి, నవంబరు 1

గుంటూరుజిల్లా పెనుమాక వుండవల్లికి వరదలవలన మితంగా నష్టము కలిగినదనీ దానివలన పుల్లిపైరు, యితర పైర్లు విపరీతంగా దెబ్బతిన్నవి దానివలన రెండుమూడులక్షల రూపాయలవరకు రైతులకు నష్టము గలిగింది.

కేరళ మంత్రులపై అవినీతి ఆరోపణలు నిరాధారమైనవటి

ప్రధాని నెహ్రూ అభిప్రాయం

కైరో, నవంబరు 3

కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్, పరిశ్రమల మంత్రి శ్రీ దామోదర మీనన్‌లపై జరిగిన అవినీతి ఆరోపణలు నిరాధారమైనవని ప్రధాని నెహ్రూ నేడిక్కడ తన అభిప్రాయం వెల్లడించారు.

ఈ ఇద్దరిపై చేయబడిన ఆరోపణలకు సంబంధించి తనకు సమర్పించబడినట్రా లన్నింటిని పరిశీలించిన పిదపనే తాను ఈ నిర్ణయానికి వచ్చినట్లు శ్రీ నెహ్రూ పేర్కొన్నారు

శ్రీ నెహ్రూ ఈ ఆరోపణల కిచ్చిన సమాధానం ప్రకటన నేడిక్కడ అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సభ్యులకు పంచిపెట్టబడ్డాయి.

అరుపేజీలున్న ఈ జవాబులో ప్రధాని నెహ్రూ ఈ ఆరోపణలు చేయబడ్డ పరిస్థితులను వివరించారు. 1962 జనవరిలో ఈ ఆరోపణలు మొట్టమొదటిసారిగా కొన్ని మళయాళం దినపత్రికలలో ప్రచురించబడిన సందర్భంగా, వాటిపై వరుసగా దావాలు వేయడం, అనంతర చైనాదాడి ఎలితంగా దేశంలో ప్రకటించబడిన అత్యవసర పరిస్థితి దృష్ట్యా ఆ దావాలు ఉపసంహరించుకోనబడినాయని వివరించారు, ఆరోపణలు ఉపసంహరించుకొనబడకుండా దావాలను ఉపసంహరించడం వాటిలోనియం కాకపోయినప్పటికీ, అప్పటి పరిస్థితులదృష్ట్యా కేరళ ప్రభుత్వం ఈ దావాలను ఉపసంహరించుకొనడం న్యాయసమ్మతంగానే కనిపించిందని శ్రీనెహ్రూ తెలియజేశారు.

అందువల్ల ఈ దావాల ఉపసంహరణపై ఎలాంటి వ్యతిరేక నిర్ణయాలు చెయడం సాధ్యంకాదని ఆయన అభిప్రాయం పలిబుచ్చారు.

ఈ ఆరోపణలపై తిరిగి వాదోపవాదాలు జరుగుతున్నందువల్ల వీటికి సంబంధించిన అంశాలను ఎరిశీలించవలసిందిగా కాంగ్రెసు వర్కింగుకమిటీ తనను కోరిందని శ్రీ నెహ్రూ అన్నారు.

శ్రీ శంకర్ ట్రక్కులను కొనడంలోగాని లేదా కారు ప్రమాదానికి సంసంధించిన భీమా ద్రవ్యాన్ని తీసుకొనడంలోగాని అనుచిత్యమైన విషయం తనకు కనబడ్డలేదని, ట్రక్కుల కొనుగోలు వ్యవహారంలో శ్రీ శంకర్ అవినీతికి పాల్పడినట్లు ఆరోపించటానికి అవకాశం ఉన్నట్లు తోచడంలేదని ఆయన అన్నారు

అలాగే అక్రమమార్గాల్లో కొనుక్కు తీసుకొన్న విషయంలో శ్రీ శంకర్ ఎమిమణికై జరిగిన ఆరోపణకూడా నిరాధారంగాకన్పిస్తున్నదని శ్రీ నెహ్రూ చెప్పారు

సోమాలియా-చైనా వర్తక ఒప్పందం

మొగాదిషో, నవంబర్ 4

సోమాలియా-చైనా దేశాలమధ్య జరిగిన ఒక వర్తక ఒప్పందంపై నిన్న యిక్కడ సంతకాలు జరిగాయి.

ఈ ఒప్పందం క్రింద చైనా, సోమాలియా దేశం నుండి, సాంబ్రాణి పరిమళద్రవ్యాలను, బంగాలను, ధాన్యం, నూనె విత్తులను బదులు చేస్తుంది. తోలు లోహం యితర వినిమయ సరుకులను, యంత్రాలను, రసాయనిక వస్తువులను, తేయాకు, వైద్య పరికరాలను అదేలానికి ఎగుమతి చేస్తుంది

పీలూరు సమీప గ్రామమైన గోవన్న పాలెంలో కుటుంబనియంత్రణ శిబిరానికి 1 వ తేదీన జిల్లాకలక్టరు శ్రీ జి. ఆర్. నాయిడ్ ప్రారంభోత్సవం జరిపారు.



బంగారు కంట్రోలును రద్దుచేయాలని కోరుతూ వినుకొండలో 200 మంది స్వర్ణకారులు నవంబర్ 1 న ఉపవాసదీక్ష జరిపారు

గుంటూరు - రేపల్లె బ్రాంచి లైన్ రైలు ప్రయాణీకుల సభ

రేపల్లె, నవంబరు 4

గుంటూరు - రేపల్లె బ్రాంచిలైన్ రైలు ప్రయాణీకుల మహాసభ రేపల్లె అశోకమహల్లో ఎనిమిదవ తేదీ సాయంత్రం 2.30 గంటలకు జరుగుతుంది

ఈ సందర్భంగా శ్రీ కె రోశయ్య అధ్యక్షులుగా, శ్రీ మేకా రామకోటేశ్వరరావు కార్యదర్శిగా ఆహ్వానసంఘం ఎన్నికయింది.

కార్యక్రమం: 6 వ సాయంత్రం: 2.30 గంటలనుండి మహాసభ ప్రారంభం. అధ్యక్షులు శ్రీ కాసు వెంగళరెడ్డి ఎం. ఎ. (గుంటూరు జిల్లా పరిషత్ అధ్యక్షులు) ప్రారంభకులు శ్రీ పి ఆర్ చోప్రా డివిజనల్ సూపర్నెంటు, విజయవాడ, సదరన్‌రైల్వే, ఉపన్యాసకులు శ్రీ కొరటాల సత్యనారాయణ (ఎం.ఎల్ ఏ), శ్రీ అనగాని భగవంతరావు, శ్రీ నాదెళ్ళ వెంకటకృష్ణారావు, శ్రీ ఉన్నవ చింపయ్య (రేపల్లె సమితి అధ్యక్షులు, శ్రీ తుమ్మూరి సుబ్బారావు, (ఎం ఎల్ ఏ), శ్రీ కాంతూరి సీతారామయ్య, శ్రీ నసకా కోటయ్య (నల్లపట్ల సమితి అధ్యక్షులు)

మైకా గని కూలి నలుగురి మృతి

విశాఖజిల్లాలో దుర్ఘటన

హైదరాబాద్, నవంబరు 3

దక్షిణ విశాఖజిల్లా, జోడిగుడా అనేచోట మైకాగనిలో చరియకూలిన పలితంగా అక్టోబరు 15 వ తేదీన నలుగురు ఎనివారు ప్రాణాలు కోల్పోయారు.

తీర్మాన పాఠం

(2వ పేజీ తరువాయి)

వస్తువుల ధరల పెరుగుదలను అరికట్టుటకు సరిపడిన ధరలకు వినిమయవస్తువుల సమ్మే దుకాణాలను ఏర్పాటు చేయాలి వీటి ద్వారా రైతాంగానికి వ్యవసాయ కార్మికప్రజానీకానికి అవసరమైనవి కనుగుణమైన సరఫరా చేయాలి. తద్వారా ప్రయివేటు వ్యాపారుల లాభ వృద్ధిని అదుపులో పెట్టాలి

భూమిలేని వ్యవసాయ కార్మికులకు, పేద రైతాంగానికి సంబంధించిన యీ క్రింది కోర్కెలపై గూడా కేంద్రీకరించాలి

1 బంజరు ఎడారిభూములకు, భూమిలేని వ్యవసాయ కార్మికులకు, పేద రైతాంగానికి ఎంపికజేయాలి వారి సొంత వ్యవసాయానికి, వారి నివాసాల నిర్మాణానికి తగు విధంగా సబ్సిడీలను, సాంకేతిక సహాయాన్ని అందించాలి

2 ప్రభుత్వ ప్రభుత్వేతర వ్యవసాయ క్షేత్రాలలో పనిజేసే వ్యవసాయ కార్మికులకు జీతం వేతనం యివ్వాలి

అభివృద్ధిరోధకవర్గాల తీవ్ర ప్రతిఘటనను గుర్తుపెట్టుకున్న రాజ్యాంగపట్టపు 17వ సవరణను రద్దుచేయుటకు, విశాల ప్రాతిపదికపై ప్రజా సమీకరణకు కమ్యూనిస్టుపార్టీ కృషిచెయాలి

కమ్యూనిస్టుపార్టీ శ్రామిక ప్రజానీకం పక్షాన నిలబడింది. అక్రమ ప్రమోజనాలవల్ల ఏర్పడుతతో, వారి ప్రమోజనాల సాధనకోసం జరిగే పుక్కలాల ఘర్షణలోని విధిగా సమర్థిస్తుంది

మితవాదపక్షం ప్రజా ఎదాదిని కదిలించేవేని, అభ్యుదయశక్తులు పురోగమనానికి తీసుకల్పించే ప్రజా పోరాటాలన్నింటికీ అభ్యుదయకర శక్తులు దొడ్డాటు లభ్యం కాగలదని కమ్యూనిస్టు పార్టీ విశ్వసిస్తోంది

ఆంధ్రయూనివర్శిటీ లా పరీక్షా ఫలితాలు

వాల్తేరు నవంబరు 4

ఈ ఏడాది సెప్టెంబరులో జరిగిన లా పరీక్షలో దిగువసంఖ్యలుగలవారు తుత్తీర్ణులయ్యారు.

లా మొదటి పరీక్ష

(గూడ నిబంధన)

మొదటిశ్రేణి లేదు
రెండో శ్రేణి 4 16 19 24 26
ఒకటో డివిజన్‌లో లేదు.
రెండో డివిజన్‌లో లేదు
మూడో డివిజన్‌లో లేదు

ట్రానిటరీ రెగ్యులేషన్సు పార్ బి. ఎల్ పార్ట 2 క్రింద ఎల్ ఎల్ లో 'ఇండియన్ ఎవిడెన్సు అండ్ పరీక్షకు హాజరైన బి ఎల్ విద్యార్థులు 30 30ఎ 30బి 32 33 34 8 12 23 సంఖ్యల ఫలితాలు తర్వాత ప్రకటింపబడతాయి.

బి. ఎల్. డిగ్రీ పరీక్ష

మొదటిశ్రేణి - లేదు
రెండోశ్రేణి - 36 37 39 40 46 50 51,
ఒకటో డివిజన్‌లో - లేదు,
రెండో డివిజన్‌లో - 53,
మూడో డివిజన్‌లో - 53,
30, 38, 42, 45 సంఖ్యల ఫలితాలు తర్వాత ప్రకటింపబడతాయి.

ఎం. ఎస్. సి. (అగ్రి)

శ్రీ పి. సుబ్బారావు చెరకు జబ్బులు గురించి వ్రాసిన థీసిస్‌కు ఆయనకు ఆంధ్రవిశ్వవిద్యాలయ సెనెట్ ఎం ఎస్ సి (అగ్రి) మొదటి తరగతి డిగ్రీ నిచ్చింది.

గ్రామదానం భూదానం చేసిన గ్రామాల అభివృద్ధిపై జరిగిన సభ ఢిల్లీలో 3 వ తేదీన ముగిసింది.

Sulekha
స్పెషల్
ఫౌన్‌టెన్ పెన్
సిరా

4 స్థిరమైన రంగులలో లభించును.

★ బ్లూ - బ్లాక్ ★
★ రాయల్ బ్లూ ★
★ బ్లాక్ ★
★ బ్రౌన్ ★

SULEKHA WORKS LTD
CALCUTTA-38

PRO/SW-6

జాండు
అశోకారిష్ట

స్త్రీలకు ఆరోగ్యములోను జబ్బు సమయాలలోను పరప్రసాదిని

నాయనా! జాగ్రత్తగా వినుము

నిమంగా వెళ్ళిరా! చాలమంది నీకూ ఒక ఉపాధి వస్తుంది ఈ కుటుంబ బాధ్యతల్ని నీవు వహించవలసిన రోజులు వస్తాయి నీవు యింతవరకు చూసి యింట్లో గడిపినది అందుకు శిక్షణగా మాత్రమే

నేను బాధ్యతలు తుంచి కాదు కాని నీకు కుంచి చదువు చెప్పించేగలిగాను అందుకు మరిదునుంచి జాగ్రత్తపడ్డాను కొద్దికొద్దిగా జీవిత భీమాలో అదా చేశాను అడబ్బే నీ చదువుకు ఉపకరించింది అదే నీకు నా వారసత్వం ప్రపంచంలో అడుగుపెట్టు నీ జీవిత మార్గం చూసుకో

ఒక్కమాట జ్ఞాపకముంచుకో ఒకనాడు నీకూ యీమాదిరి బాధ్యతలు వస్తాయి అనాటికొరకు యీనాటినుండి జాగ్రత్తపడాలి జీవిత భీమా అన్ని అవసరాలకు అద్భుతంగా పనిచేస్తుంది అదే తండ్రి వలహా! నీకైనా వృత్తిని చేపట్టబోతున్నా, లేక ఉద్యోగంలోనే వున్నా జీవిత భీమా కార్యక్రమాన్ని నేడే ప్రారంభించు

జీవిత భీమాకు
ప్రతిగా మరొకటి లేదు

సంపాదకవర్గం: కాట్రుగడ్డ రాజగోపాలరావు (అధ్యక్షులు), పీటుకూరు జలరామమూర్తి, తుమ్మల వెంకటరామయ్య. విశాలాంధ్ర పబ్లిషింగ్ సమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రుగడ్డ రాజగోపాలరావు స్వతంత్ర ఆర్ట ప్రింటర్స్, విజయవాడ-4